Reg. No. 1118. విడిపత్రిక ఒకణా.

ఆంధ్రపత్రిక

316161

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS. FRIDAY, 8 12 1944 No. 204

బుడాపెస్టువై కొత్తముట్టడి

మూడుదిశలగా రష్యన్ విజృంభణ

లండన్, డిసెంబరు 6: హంగరీ రాజధాని బుడాపెస్ట్ నగరంపై రష్యన్ సేనలు నిన్న ఉదయము పెద్దయెత్తున మొదటి ప్రారంభించినవని జర్మన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది. ఈశాన్య, దక్షిణదిశలగా బుడాపెస్టువైపు దండెత్తుచున్నవని ఈ కొత్తముట్టడిలో రష్యనులు ఉద్దేశిస్తున్నారట.

దక్షిణదిశనుంచి వస్తున్న రష్యన్ సేన ఇప్పటికే డాన్యూబ్ నదిని అధిగమించి దగ్గరగా ఇదే జర్మన్ ప్రకటన తెలుపుతున్నది.

బుడాపెస్టునగరానికి రెండు వైపులా యుద్ధం భయంకరస్వరూపాన్ని ధరించిందని కూడా జర్మను ప్రకటన తెలియజేస్తున్నది.

రెండు కేంద్రాలు

డాన్యూబ్ నదిలోని సిసీపెల్ అనే లంక, బుడాపెస్టుకు ఈశాన్యంగా 30 మైళ్లలో వున్న హాట్వాన్ పట్టణం రష్యన్ సేనలకు ఈ కొత్త విజృంభణలో కేంద్రస్థానాలు. హంగేరియన్ రంగంలోని సిగతా ప్రాంతాలలో - ముఖ్యంగా మిస్కోల్క్ వద్ద-కూడా రష్యనులు స్వస్థానాలను రక్షించుకోడానికి దాడులు జరిపారని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది. సిసీపెల్ లంక బుడాపెస్టు దక్షిణ పరిసరాలవరకు విస్తరించి వున్నదని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

జనరల్ పెటోవ్, మార్షల్ మాలినోవిస్కీ, మార్షల్ బోల్బుఖిన్ల అధ్వర్యంకింద రష్యన్ వైన్యాలు ఉత్తర, పశ్చిమ, దక్షిణదిశలగా బుడాపెస్టుదిశగా విజృంభించి ముట్టడి సాగిస్తున్నవని మాస్కో ప్రకటన ఫలితాన్ని తేలిపేసే సంకల్పంతో ఆస్ట్రియను రెండు యుద్ధాన్ని కూడా బోల్బుఖిన్ దళాలు సాగిస్తున్నవి. బలాటన్ సరస్సులో కనీసం సగభాగమైనా రష్యనుల వశమైనట్లు తెలుస్తున్నది. బలాటన్ సరస్సూ, డాన్యూబ్‌నదికీ మధ్యరష్యనులు 50 కి పైగా జనపదాలను పట్టుకున్నారు.

హంగరీలోని బలాటన్ సరస్సుకు చేరిన రష్యనులు ఆ సరస్సు దక్షిణపు వడ్డున వున్న రైలుమార్గాన్ని చాలాచోట్ల నరికివేశారు. బలాటన్-బోర్గార్ అనే ప్రధానమైనచోటు వీరిచే పట్టుకోబడింది.

బుడాపెస్టుకు దక్షిణంగా డాన్యూబ్ పడమటి వడ్డున వున్న ఎర్క్సీ పట్టణం రష్యనుల వశమైందని జర్మన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

అదనపు బలాలు

ఆస్ట్రియా ప్రాంగణంలో భయంకర యుద్ధం సాగుతున్నదనీ, రష్యనులు అదనపు టాంకు బలాలను, ఆశ్విక దళాలను ప్రయోగిస్తున్నారనీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి మాస్కోనుంచి వ్రాస్తున్నాడు. జర్మనులు కూడా విస్తారంగా కొత్త బలాలను యుద్ధరంగానికి తరుముతున్నారు. ఆస్ట్రియా కూర్పు యుద్ధంలో ఇది కడపటిదశ కాకచ్చు.

యుగోస్లావ్ - స్టిరియా ప్రాంతాలలో ప్రయాణాలన్ని నిలచిపోయినవనీ, ఆస్ట్రేలియన్ స్వాతంత్రదళాలు సరిహద్దులలో వున్న స్కుటారీని వశపరచుకున్నవనీ, జాగ్రెబ్, డాన్యూబియన్ తీర రైలుమార్గాన్ని యుగోస్లావ్ దళాలు చాలాచోట్ల నరికి వేసినవనీ మర్షల్ టిటో కార్యాలయ ప్రకటన.

చిండ్విన్ నదీస్థావరం విస్తరణ

శత్రు సప్లయి మార్గాల విధ్వంసనం

క్యాండీ, డిసెంబరు 6: నేటి అగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటనయిలా తెలుపుతోంది:

చిండ్విన్ తూర్పుఒడ్డున మిత్రస్థావరం విస్తరణ కార్యక్రమం శత్రుప్రతిఘటనయున్నప్పటికీ క్రమంగా సాగుతోంది.

భామోకు 500 గజాల దూరంలో నుండే విమానస్థావరం మిత్రసేనల వశమైనదున అక్కడి జైనాసేనల స్థితి బలపడెను. ఈ ప్రాంతాన విరావతివద్ద జైనాసేనలు నిన్న కొన్ని స్వల్ప విజయాలు సాధించినయి. ఇతరచోట్లలో మిత్రస్థావరాలు బలపడుతున్నవి. రేవు బ్రిటిషు గన్‌సిపాయీలు రైల్వే కాలువాయలో ఎట్టి ప్రతిఘటన లేకుండా పిన్యేబు 4 మైళ్లు దక్షిణంలో ఉస్థానం చేసుకున్నారు.

మిత్రమానాలు నిన్న కలేవా ఆవల శత్రుస్థానాలను ఆక్యాబులోని లక్ష్యాలను బాంబుచేశాయి శత్రువుల నీటిమార్గాలలో మందుగనులు వేశాయి. ముఖ్యబంగ్లాలో నిన్న జరిగిన దాడిఫలితంగా మూడు వంతెనలు ధ్వంసమై మరికొన్ని పాడైనవి. ఈ దాడులవల్ల జపానువారి మార్గాలు విశేషంగా విశేషమయ్యేను శత్రుసేనలు వాటి సప్లయిలు యుండిన మూడే వాయవ్యాన రెండు గ్రామాల్లో అనేకమంటలు చెలరేగినయి.

శత్రుస్థానాలు చెఫాంగ్ భూమిచేశారు

సాల్వీన్ తీరంగుండా అసోసియేటెడ్ ప్రెస్ యుద్ధలేఖకుడు యం. యం. సమార్కర్ గారు డిశంబరు 2 వ తేదీని యిలా వ్రాశారు:

బర్మాలోకు సరిహద్దు పట్టణమగు వాటింగుకు 24 మైళ్లలో నుండే చెఫాంగ్ నుంచి జపానువారు రహస్యంగా పారిపోయారు. 12 రోజులక్రితం నుంచీ వంచి కూడా యివేధంగా వారు తమ కాళ్ళకు బుద్ధిచెప్పారు. చైనాసైనికులను అమెరికన్ సలహాదారులు నిన్న ఆ పట్టణాన్ని పట్టుకొన్నారు. గతవారంలో చైనావారు చెఫాంగు ఫిరాయింపబలు బలమైన స్థావరాలు ఆక్రమించుకొనుటచే ఆ పట్టణంమీద వత్తిడి ఎక్కువైంది. ప్రాణాలను రక్షించుకోబూనికి జపానువారు అక్కడనుంచి ఉపసంహరించారు. వారు వెళ్లిపోయారు. చైనాసేనల పురోగమనాన్ని ఆలస్యపరచే నిమిత్తం రెండుగ్రామాలను వదలేసలను తగులబెట్టారు.

చెఫాంగ్ ఆక్రమణవల్ల బర్మాలోకు యిప్పటికి దాదాపు 670 మైళ్లు మిత్రస్వాధీనమైంది. సరిహద్దు చేరుటకు యింకా 24 మైళ్లు మాత్రమే పట్టుకోవలసి ఉంది.

మాణిక్యాల నగరంపై బాంబులు

మాండలేకు 70 మైళ్లు యీశాన్యంగా నుండే మోగాక్ అనే మాణిక్యాల నగరాన్ని మిత్రమానాలు రెండుతోజుల పాటు దాడులుగావించి తీవ్రంగా నష్టపరచినయి. యుద్ధానికి పూర్వం మోగాక్ పట్టణం మాణిక్యముల ఉత్పత్తికి ప్రపంచంలో కెల్లా గొప్ప కేంద్రాల్లో ఒకటై యుండేదు. ఇది యిప్పుడు ఉత్తరబర్మా రంగానికి జపానువారి ముఖ్య సప్లయి స్థావరమై యున్నది. (ఎ. ప్రె)

టుషాన్ వశమైందని జపాన్ ప్రకటన

చుంగ్కింగ్, డిసెంబరు 6: క్వీచౌ రాష్ట్రంలో క్వీయాంగ్‌కు 70 మైళ్లు వైరుతిగా టుషాన్ కద్ద పోరాటం సాగుతూ ఉండగానే అక్కడనుంచి చేనాసేలు శరణార్థులు చుండికి సుమారు పట్టణాలు చేరుకుంటున్నారనిన్నీ యీ రాత్రి వెలువడిన చైనా ప్రకటన చెబుతోంది. చైనాసేనలు చియాలో నది ఉత్తరమునా, టుషాన్ దక్షిణంలోను జపానుసేనలను ఎదుర్కొని యుద్ధం చేశాయి. పదాయి ఆక్రమించిన గ్రామం కూడా చైనావారి వశమైంది.

టుషాన్ ఆక్రమించుకొన్నట్లు జపానువారు ప్రకటించినవార్త గ్రహపడలేదు. గాని అక్కడి స్థితి ఆందోళనతో గమనింపబడుచున్నదని మాత్రం చైనా ప్రకటన తెలుపుచున్నది. క్వీచౌ రాష్ట్రానికి వశమైతే చుంకింగ్‌కు 200 మైళ్ళలోను కున్మింగుకు 320 మైళ్ళలోను వారికి నుంచి విమాన స్థావరం కలదు తుంది. కున్మింగు రక్షణ వశమైతే ఇండియాలోని రక్షణ పడుచున్న కొత్త సప్లయి మార్గం పెట్రోలు గొట్టాల వరస వృథాకాగలదు. (రాయిటర్.)

ఏథెన్స్‌లో విరామంలేనిపోరు

గ్రీస్ జాతీయ విముక్తదళాలపై బ్రిటిష్ టాంకుల ప్రయోగం

ఏథెన్స్, డిసెంబరు 6: నగర మధ్యంలో ప్రజలకర పోరాటం జరుగుతోంది. బ్రిటిషు సైన్యాలూ, గ్రీకు సైన్యాలూ గెరిల్లాలను ఇల్లు ఇల్లూ శోధించి తరిమివేస్తున్నాయి. కొందరిని ఖైదీలుగా పట్టుకుంటున్నారు.

గ్రీకు జాతీయ విముక్తసైన్యమయిన ఈలాస్‌పై బ్రిటిషు టాంకులూ, పారాట్రూపులూ ప్రయోగించడ మవుతున్నది. బ్రిటిషు సైనికులను ప్రధాన కార్యస్థానం నుంచి లారీలమీద పంపుతున్నారు. పైరేస్ రోడ్డుమీద బ్రిటిషుఉద్యోగి ఒకడు హతుడయాడు. ఒక సోల్జరుకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈలాస్ సైనికులు ఇళ్ళకప్పులపై నుంచి మరకుహాకులను పేలుస్తూ, ఇళ్లల్లో తయారైన బాంబులను కూడా వేస్తున్నారు. వీరిపై బ్రిటిషు టాంకులూ, కవచదళాలూ మరకుహాకులను ప్రయోగిస్తున్నాయి.

విస్తారమైన ప్రదేశంలో పేల్పులు

రాత్రి అంతా గందరగోళంతోనే జరిగిపోయింది. ఈలాస్ సైన్యాలు ఎటుగా పంచేస్తున్నాయో తెలియేందుకు ఏథెన్స్ పై తారాజువ్వలను ఎగరవేశారు. పైరేస్ రోడ్డుమీద దగువకు వెడుతున్న బ్రిటిష్ పటాలంపై పేల్పులు జరిగినవనీ, అర్ధరాత్రి పన్నెండుగంటలతరువాత ఎదురుమీ పాకు పోరాటం మళ్లీ ప్రారంభమైంది. త్వరలో నే స్తామైన ప్రదేశాలలో పేల్పు

2 వ పేజీ చూడుడు

సంఖ్యలోనూ పట్టుదలలోనూ ఎక్కువైంది. దేశస్థులకు అన్ని వైపులనుంచి ఆటంకాలు కలిగినా వెనుదీయక ధైర్యంతో ముందుకు నడిచారు. గ్రీస్ విమోచన లక్ష్యం నుండి వారు తమదృష్టిని మరల్చలేదు.

30 లక్షల జర్మన్ సైనికుల నష్టం

పారిస్, డిసెంబరు 6: గడచిన ఆరు మాసాలలో 30 లక్షలమంది జర్మన్ సైనికులు నష్టపడ్డారని ఫ్రెంచి మిలిటరీ ప్రచారకశాఖ డైరెక్టర్ కర్నల్ లమెనెల్‌చాస్ ప్రకటిస్తున్నాడు.

విదేశాలలోని భారతీయులు

ద. ఆఫ్రికా హైకమీషనరు అభిప్రాయం

కొల్హాపూరు, డిశంబరు 6: బ్రిటిషుదక్షిణాఫ్రికాకు ఇండియా ప్రభుత్వం తాజాగా హైకమీషనరుగా కొత్తగా నియమింపబడిన రామారావు దేశముఖుగారు నేడు కొల్హాపూరులో ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

దక్షిణాఫ్రికాకు వెళ్లి నేను అక్కడి భారతీయుల విషయంలో సాధింపగల్గిన దేదో చాలా ఉన్నదనే గొప్ప ఆశతో వెళ్లడంలేదు. కాని అచటి భారతీయుల హక్కులు భద్రతలను కాపాడుటకున్నూ భారతీయుల ఆత్మగౌరవమును కాపాడుటకున్నూ నాశక్తిమేరకు ప్రయత్నిస్తాను. లోకమాన్య తిలకు మహాశయుని సిద్ధాంతములను అనుసరించినవాడ నగుటచేత, నిజపరిస్థితులను క్రియాత్మకంగాఉన్న సంగతి దృష్టియందు గమనించి కర్తవ్యమును చిత్తాను. కాని, కార్యసాధనలో మధ్యేమార్గమైన సమాధానపద్ధతియే ప్రశస్తమార్గం. ఖండాంతరములందు అనేక దేశాలలో ఉన్న భారతీయుల కష్టాలన్నీ గట్టెక్కగలవనంటే ఒక్కటే సాధనోపాయముంది. అది ఏమనగా లేక, భారతదేశానికి స్వాతంత్ర్యం రావాలి - మనకు సాధ్యమైన జయప్రదమైన అక్కడ కవచ్చే సాధనోపాయముల వల్లకీలైనంతత్వరలోనే సాధింపాలి

హాల్‌కు స్టాలిన్ సందేశం

'మీరు సత్వరంగా ఆరోగ్యాన్ని పొందాలని ఆశించుచున్నాను' అని మర్షల్ స్టాలిన్ కార్డెల్ హాల్‌కు ఒక సందేశాన్ని పంపించాడు.

కార్మిక, కర్షక ప్రజారాజ్యం

కాంగ్రెస్ లక్ష్యం: మహాత్ముని స్పష్టీకరణ

గాంధిజీతో - ఆచార్య రంగా సంప్రదింపుల వివరం



మద్రాసు, డిసెంబరు 6: భారత శాసనసభ్యుడు ఎన్. జి. రంగాగారు రైతుల సమస్యలను గూర్చి గత 2 మాసములలో గాంధిమహాత్ముతో చర్చించి యుండిరి. ఈ సంభాషణలలో తాము అడిగిన ప్రశ్నలను మహాత్ముడు వారికొసంగిన సమాధానములను నేడు ఆచార్యరంగాగారు పత్రికలకు విడుదలచేసియున్నారు.

రంగాగారు: 'న్యాయతః రైతు భూమికి హక్కుదారు డవియు, లేదా హక్కుదారుడుగా నుండవలెననియు మీరు చెప్పుచున్నారు. దీనికి అర్థము రైతు తాను సాగుచేయు భూమి పై కంట్రోలు సంపాదించవలెనని మాత్రమేనా లేక సంఘములో, ప్రభుత్వములోను ముచి ప్రాబల్యము, అధికారము గూడ సంపాదింపవలెననియా? రైతులకు భూమిమీద మాత్రమే యుండి ప్రబలమైన రాజకీయాధికారము లేనియెడల వారస్థితి సోవియట్ రష్యాలో యెంత అధ్వాన్నముగా నున్నదో అంత అధ్వాన్నముగా నుండును. ఆదేశములో రాజకీయాధికారము ప్రజాసియంతృత్వ హస్తగతమై యున్నదను విషయము ప్రసిద్ధమే.

అన్నివిధములైన అధికారములు రైతుకే

మహాత్ముడు: సోవియటు రష్యాలో యేమి జరిగినదో నాకు తెలియదు. కాని జార్జ్ వ్యవహారిత్యముపై నాధారపడు ఉద్యమము ద్వారా మనకు స్వాతంత్ర్యము చేకూరనయెడల నది ప్రజాతంత్రస్వరాజ్యమై యుండునను నిస్సంశయము. (డెమొక్రాటిక్ స్వరాజ్) ఇట్టి స్వరాజ్యములో రాజకీయాధికారముతో సహా అన్నివిధములైన అధికారములు రయితులలో నుండవలెను.

రంగాగారు: "పరోక్ష భూస్వాములకు, జమీందార్లకు భూమిపైహక్కు వుండరాదు ఉత్తర్వోత్తరా జమీందారీపద్ధతి రద్దు చేయవలెను" అని మీరు చెప్పుచున్నట్లు నేను వ్యాఖ్యానము చేయుట సరిగా నుందునా?

ధర్మకర్తృత్వపద్ధతి

మహాత్ముడు: మీ వ్యాఖ్యానము సరిగానే యుండును. కాని ప్రభుత్వేచ్ఛవారిచే క్రమపరుపబడిన దేశంలో ఒకవిధమైన ధర్మకర్తృత్వపద్ధతి నాసృష్టిధర్మములో నున్నది. దీనినే సులభముగా చెప్పెదను కారణములేకుండా జమీందార్లతో గాని, మరే తరగతివారితో గాని వైరము తెచ్చిపెట్టుకొనగోరను

(2 వ పేజీలో)

సార్‌వద్ద నాజీల వెనుకంజ

అమెరికను తృతీయసైన్య విజృంభణము

లండన్, డిశంబరు 6: లోరెయిన్ ప్రదేశంలో అమెరికన్ తృతీయ సైన్యం గడచిన 24 గంటలలో 7 మైళ్ళ పురోగమించి, సార్‌గ్యూమైన్స్ పట్టణ పొలిమేరలను చేరినదని పారిస్ నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. సీక్రీడ్‌ప్రాంతానికి దెయిసం సార్ మండలంలో జనరల్ పాటన్ సేనల విజృంభణను అరికట్టగలమనే ఆశ లేదు. జర్మనులు సీక్రీడ్ ప్రాంతానికి తిరోగమిస్తున్నారు. సార్ బ్రూకెన్, సార్‌గ్యూమైన్స్ వున్న పారిశ్రామిక పరగణాను జర్మనులు త్వరలోనే నిష్ఖాళీచేయవలసి వస్తుంది.

సార్ బ్రూకెన్ పట్టణానికి దక్షిణంగా వంకరటింకరగావున్న 12 మైళ్ళ రంగంలో తృతీయసైన్యం కొన్ని విజయాలను సాధించింది.

ఇక్కడ జైగ్ఫ్రైడ్-టి ఫెన్ బాచ్ కనుమ వద్ద 25 మందిరపుమైళ్ల ప్రాంతంలో జర్మనులకు సప్తమసైన్యపురోగమనం ఫలితంగా చక్ర బంధ్యదమాదం ఏర్పడవచ్చు. ఈ ఉత్తరదిశన నవమసైన్యం రోరినదిని దాటడానికి సంసిద్ధమవుతున్నది. విపరీతమైన వర్షాలవల్ల ఈ నది పొంగిపొరలి ప్రవహిస్తున్నది. అందువల్ల గస్తీదళాలు దాటడానికి యత్నించి విఫలమైనవి.

బ్రిటిషుసేనల ప్రాంతాన నిజ్మెగెన్ వద్ద ఈ నదిలో వరదలు ఏమంత ఎక్కువగా లేవు. మెజ్జ్ దుర్గశ్రేణికి దెయిం మరొక దుర్గం సెయింట్ క్వెంటిన్ మిత్రసేనల వశమైంది. డిల్లింజెన్ శిథిలాలలో ప్రస్తుతం యుద్ధం సాగుతున్నది. ఇది సార్ నదితూర్పు ఒడ్డు సార్ లాటెర్న్‌కు 5 మైళ్లు ఉత్తరంగా వున్నది.

పశ్చిమ యూరప్‌పై మిత్రసేన దిగి ఈ 6 వ తేదీకి సరిగా ఆరునెలలైంది మిత్రసేన యూరప్‌పై ఎప్పుడు దిగుతుందా అని ఒకప్పుడు ఎదురుచూసిన జర్మనులు ప్రస్తుతం రైన్, సార్, లోరినదులపై మిత్రదళాలు ఎప్పుడు విజృంభిస్తవో నని ఎదురుచూస్తున్నారు

రూర్‌రంగంలో మార్పేమీలేదు; జెర్మాన్ ప్రైజ్ గ్రామం మాత్రం మిత్రవశమైంది సార్‌లాటెర్న్‌లో కొన్ని స్థానాలలో జర్మనులు ఇప్పటికీ ప్రతిఘటిస్తున్నారు. జనరల్ పాటన్ సేనలు సీక్రీడ్ శ్రేణిలోనే విజృంభిస్తున్నవని చెప్పవచ్చు. సార్ బ్రూకెన్ ధగ్ధగాయమానంగా మండిపోతున్నది.

రోర్ నదీతీరంలో వున్న జ్యూలిక్, లిరిక్ ప్రాంతంలో కొద్దిగూర్పులేమీ లేవు. సార్‌లాటెర్న్‌కు వాయవ్యంగా జరిగిన జర్మను ఎదురుదాడిని మిత్రసేన తరిమివేసినదని జనరల్ ఐసెన్‌హోవర్ ప్రకటన. స్టార్లిన్ బర్గుకు వాయవ్యంగా వున్న మెట్జిన్ దుర్గం లొంగిపోయింది. మెర్ట్ జెయిలర్‌లో మిత్రసైన్యం ప్రవేశించింది.

రూ. 70 వేల చోరీ

భీమవరం ప్రాంతంలో

భీమవరం, డిసెంబరు 5: వేంప్రగ్రామ శివారు కట్టావారిపాలెంలో కట్టా వెంకటరెడ్డిగారి దిబ్బలో సుమారు 70 వేల రూపాయల కరెన్సీనోట్లు చోరీ జరిగింది. వీరవాసరం పోలీసువారు యీ సదర్భములో వెంకటరెడ్డిగారి నౌకరు పాలూరన్న మరి నలుగురి ఎత్తుకుపోశారు. పోయినసొమ్ము రూపాయలు సుమారు 6087 కొంకినట్లు తెలియవస్తుంది. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జపాను విమానోత్పత్తి ఎక్కువగుచున్నది

అమెరికా నౌకాకార్యదర్శి హెచ్చరిక

వాషింగ్టన్, డిశంబరు 6: జపాను విమానబలం యింతకు పూర్వంకంటె యిప్పుడు ఎక్కువగా నుందనియు వాటి ఉత్పత్తి అధికంగా జరుగుతోందనియు, అమెరికా నౌకాశాఖ కార్యదర్శి జేమ్స్ ఫారెస్టాల్ గారు యీవాళ ఒక హెచ్చరిక చేశారు.

వెనుక అమెరికా విమానబలాలకు యుండిన అధికత్వత యిప్పుడు చాలా తక్కువైంది. విశేషంగా యిప్పుడు అభివృద్ధి గాంచియున్న యీ జపాను విమానబలం జపానుపై భావికాలంలో అమెరికా జరిపే నౌకాసైనిక యుద్ధకార్యములకు చాలా ప్రతిబంధకము కావచ్చును. కొంత కాలం నుండి జపాను విమానాల ప్రతిఘటన తీవ్రంగా ఉంటూ వున్నది. అది తీవ్రతరము కావచ్చు. ప్రతికూలాలు సంభవిస్తే తన స్థితిని సర్దుకోటానికి ఎట్టి దేశమైనా తప్పక విశ్వప్రయత్నాలు చేయును. జపాను అలాగే చేసియున్నది. యుద్ధంలో జపాను విమానసామర్థ్యబలం గాని ఉత్పత్తిగాని చులకన చేయరాదని ఫారెస్టాల్ గారు తెలిపారు.

భూగర్భ పట్టణాలు

జర్మనుల నిర్మాణం

లండన్, డిసెంబరు 6: పశ్చిమరంగంలోని ఇతర ప్రాంతాలలోవున్న విమాన విధ్వంసక స్థిరంగులన్నిటినీ రూర్, సార్ పరగణాలకు మార్చి అక్కడి రక్షణలను బలపరచడ మవుతున్నదని జర్మనులు తెలియజేస్తున్నట్టు 'టైమ్స్' పత్రిక స్టాక్‌హోం విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రపంచ విమాన రహదారీ ఒడంబడిక

భారతదేశ ప్రతినిధి సంతకం చేయలేదు

చికాగో, డిసెంబరు 6: అమెరికాలో చికాగో నగరమందు సమావేశమైన అంతర్జాతీయ విమాన రహదారీ మహాసభవారు తాత్కాలికంగా ఒక కార్యనిర్వాహక మండలిని ఎన్నుకొన్నారు.

(1) ఈ కార్యవర్గ మండలియందు అమెరికా సంయుక్త రాష్ట్రాలు (2) ఇంగ్లాండు (3) హాలెండు (4) బెల్జియం (5) ఫ్రాన్స్ (6) మెక్సికో (7) బెల్జియం రాజ్యాల ప్రతినిధులు ఉన్నారు. ఖాయమైన అంతర్జాతీయ విమాన రహదారీ ఒడంబడిక వ్రాసికొనబడి, ఖాయమైన కార్యవర్గ మొకటి ఏర్పడేవరకు యీ కార్యవర్గ మండలివారే అంతర్జాతీయ విమాన రహదారీ వ్యవహారములను ఆజమాయిషీ చేస్తూవుంటారు.

ఈ తాత్కాలిక కార్యవర్గమండలిని ఏర్పాటు చేయుటకు వ్రాసుకోబడిన పత్రములను విమానరహదారీ మహాసభవారు, కొంత చిన్న మార్పులతో, ఏకగ్రీవంగా నేడు ఆమోదించారు.

భారతదేశానికి ప్రాతినిధ్యం లేదు

అంతర్జాతీయ విమాన రహదారి ఒడంబడిక పత్రంమీద భారతదేశ ప్రతినిధి సంతకం చేయలేదనీ, ఆ సభకు హాజరైన భారతీయ ప్రతినిధివర్గంలోని ఒక అధికారి అన్నాడు. కార్యవర్గంలో భారతదేశ ప్రతినిధిలేడు గనుక, భారతదేశం యీ ఒడంబడికలో సంతకంచేయడం సాధ్యపడదు.

అమెరికను రాజ్యాల తరఫున 9 మంది సభ్యులున్నూ యూరోపియను రాజ్యాల తరఫున 7 మందియున్నూ, ఆసియా ఖండము తరఫున ఒక్క సభ్యుడున్నూ నియమింపబడియున్నారని ఆ భారతీయ ప్రతినిధి అన్నాడు.

రాకెట్లు ప్రయోగం విషయమై అమెరికన్ శాస్త్రజ్ఞుల పరిశోధన

వాషింగ్టన్, డిసెంబరు 6: అమెరికన్ శాస్త్రజ్ఞులు ఇప్పుడు రాకెట్ల ప్రయోగాలకూ, ఇంకా ఇతర కొత్త ఆయుధాలను కనిపెట్టడానికి పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ విషయాన్ని అమెరికా యుద్ధ సమాచారశాఖవారు బయటపెట్టారు.

1945 లో రాకెట్ పామాను కే అమెరికాసైన్యం సుమారు 12 మిలియన్ డాలర్లను ఖర్చుపెడుతు దట

ఇటలీలో నాల్గుపక్షాల ప్రభుత్వం?

వివరాలు తెల్పడానికి పార్టీనాయకుల జంకు

కౌంట్ స్ఫోర్జావిషయమై కామన్స్‌సభలో ప్రశ్నలు



కౌంటు స్ఫోర్జా

ఇటలీప్రభుత్వ నిర్మాణం

పరోక్ష ప్రయత్నం

లండను, డిసెంబర్ 6: ఇవ్వాళ కామన్స్‌సభలో, విదేశాంగ కార్యదర్శి ఆంథోనీ ఈడెన్‌ను ఇటలీ రాజకీయ పరిస్థితి విషయమై ప్రశ్నలడిగారు.

కౌంట్ స్ఫోర్జా ఇటలీ విదేశాంగ కార్యదర్శి కావడానికి బ్రిటిషువారికి అభ్యంతర మెందుకు అని ఒకరు ప్రశ్నించారు. కౌంట్ స్ఫోర్జావిషయమై బ్రిటిషు ప్రభుత్వాభిప్రాయం డిసెంబర్ 1 న చేసిన ప్రకటనలో ఉందని ఈడెన్ ప్రత్యుత్తరం ఇచ్చాడు.

కౌంట్‌స్ఫోర్జా తన ప్రభుత్వానికి ప్రతికూలంగా ప్రవర్తించలేదని ఇటలీప్రధాని సీనార్ బోనోమీ అన్నప్పటికీ బ్రిటిషువారికగల అభ్యంతరం తీరదని ఈడెన్ స్పష్టంగా చెప్పాడు.

ఈ విధానాన్ని అంగీకరించ లేమని, అమెరికా ప్రభుత్వం తరఫున ఎడ్వర్డు స్టెట్టీయస్ ప్రకటించాడుకదా, దానిబట్టి ఐనా ప్రభుత్వపు దృక్పథం మారదా? అని ఇంకొకరు అడిగారు. ఈ నిమిషమున మా తాను ఇంతకుముందు చెప్పినదేదో అంతేనని, అంతకుమించి తాను చెప్పజేమీ లేదనీ ఈడెన్ అన్నాడు. ఐతే స్ఫోర్జా ఇటలీప్రభుత్వంలో ఇప్పుడున్నట్లే ఉండవచ్చునని, అందుకుతమ అభ్యంతరంఏమీ లేదనీకూడా ఆయనఅన్నాడు.

ఇంకా కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా, ఇటలీలోని ఆంగ్లో అమెరికన్ కమీషన్‌లోని అమెరికన్లకు బ్రిటిషు ప్రభుత్వపు దృక్పథం తెలుసునని ఈడెన్ అన్నాడు.

భారతగ్రామ పునర్నిర్మాణం

స్వయంసమృద్ధము చేయు గాంధిజీ సూచన

వర్ధాగంజ్, డిశెంబరు 6: "ప్రపంచంలో రెండు రకాల వాదనలు ఉన్నాయి. ఒక వాదనకు చెందినవారు ప్రపంచాన్ని పట్టణాలుగా భాగించాలని అంటారు. రెండోరకంవారో ప్రపంచాన్నంతా పల్లెలుగా విభజించాలని అంటారు. ఒకరు యంత్రసంపత్తిమీదా, భారీపరిశ్రమల మీదా ఆధారపడి ఉన్నారు. మరొకరు కేవలం చేతి పరిశ్రమ మీదనే ఆధారపడి ఉన్నారు. మనం రెండో పద్ధతిని ఆమోదించినాము" అంటూ గాంధీజీ అఖిల భారత చరఖా సంఘం ధర్మకర్తలసభలో ప్రసంగించారు. (ప్రసంగం కొంత ఇదివరకే ఆంధ్రపత్రికలో ప్రకటింపబడింది)

"ఇంతచేస్తే ఈ పరిశ్రమలు భారీ ఉత్పత్తి మొత్తమొన్నగా పనిచేస్తవి. ఇవి మన అభివృద్ధికి, సౌఖ్యానికి ఎంత వరకు ఉపకరించినవో తెలియదు. కాని ఒక విషయంమాత్రం స్పష్టంగా తెలుసు. ఇటీవల ప్రపంచ సంగ్రామాలు వాటివలనే! రెండవ ప్రపంచ సంగ్రామం ఇంకా పూర్తికానే లేదు. పూర్తికావడానికి పూర్వమే మూడో ప్రపంచ యుద్ధం గురించి మనం వింటున్నాం. ప్రస్తుతం ఉన్నంత కాఠిన్యంగా, మనదేశం ఇదివరకెన్నడూ లేదు. పట్టణాల్లో ప్రజలు విపరీత లాభాలను మంచి వేతనాలను పొందుతూ వుండవచ్చును. కాని ఇదంతా గ్రామీణుల రక్తాన్ని పీల్చివేయడంద్వారా లభించిందే.

"లక్షలు, కోట్లు పోగుచేయాలని మనం కోరడంలేదు. కోరం కూడా. ఎల్లప్పుడూ మనపరిధిలో సరం మనం ధనంమీదనే ఆధారపడివుండం. మనం మన ఉద్యమంకారకు ప్రాణత్యాగంచేయ సిద్ధమైతే జయించుదుం. అది తృణప్రాయం. మనకు విశ్వాసం ఉండాలి. మనకు మనం వాస్తవంగా వుండాలి. ఇవే మనకుంటే మన ముప్పయి లక్షల గ్రామాల్లో పంచితద్వారా 300 కోట్ల జాతీయ ధనాన్ని సమకూర్చగలం. ఇందుకు ముఖ్యంగా జరుగవలసింది ఏమంటే గ్రామాలను స్వయం సమృద్ధంగా చేయాలి. మీ కొకటి గమనించాలిసుమా! నాభావంలో స్వయం సమృద్ధులంటే సరుంచిత దృష్టిలో లేదు. నేను నిర్లిప్తతను ప్రచారంచేయడం లేదు. మన ఉద్యమానికి మనం విధేయులమై వుండాలి. పాలలో పంచదారకలిసిపోయినట్లు మనం ప్రజల్లోకలిసి పోవాలి. నీలైనంతవరకే గ్రామీణులు స్వయం సమృద్ధంగా వుంటే వారు వారికొలాన్ని మానసికాభివృద్ధికి, వినియోగించుతారు. ఈ మానసికాభివృద్ధి మన మాసించు అహింసాత్మకమగు భావిసామాజిక వ్యవస్థ కవసరమగు చైతన్యాన్ని ప్రజలకు కలిగిస్తుంది"

మద్రాసు రేసులు

1944 – 45

9—12—44 శనివారం

నైజామ్సు కప్

తరువాత పందెము రోజు

13—12—44 బుధవారము

కావలెను

బయాస్ బైండింగు (గౌన్లకు జాకెట్లకు పైపింగు) రంగుపోని ఉత్తమ రకపు సుదృఢమార్కు బయాస్ బైండింగుకు పెద్దపట్టణములలో డిస్ట్రిబ్యూటర్లు, కాన్వాసింగ్ ఏజంట్లు కావలెను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయగోరెదము. అసోసియేటెడ్ ఏజన్సీస్, శివకాశి, రామ్నాడు జి॥

స్టీం ఇంజను అమ్మకము

మెస్సర్సు కోరింగ్ కంపెనీవారి శా॥ నీలపల్లి ఫ్యాక్టరీలో మార్షెల్సు శే. క్లాసు స్టీం ఇంజను నామినల్ హార్సు పవరు-30 బ్రేకుహార్సు పవరు 100- ప్రెస్సరు 150 పౌ॥ గలది అమ్మకంకు వున్నది. కొనదలచినవారు నీలపల్లి ఫ్యాక్టరికి వచ్చి ఇంజను చూచి స్థిరనిర్ణయించుకొనవచ్చును. ఇంజను వర్కింగు ఆర్డరులో నున్నది.

వేలము నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, ది 1-4-45 మొదలు ది 31-3-46 సం॥రం ఆఖరువరకు ఒక సంవత్సరమునకు పశ్చిమగోదావరిజిల్లాబోర్డు యాజమాన్యమున గల సంతలలోను రేవులద్దను సుంకములు వసూలుచేయు హక్కును 6-12.44 తేదీగల పశ్చిమగోదావరిజిల్లా గెజెట్టులో ప్రచురించబడిన నోటిఫికేషనులో నమోదు చేయబడిన వాటి కెదురుగా చూపిన తేదీలయందు ఆయా స్థలములలో ఆయా ఉద్యోగస్థులవలన బహిరంగముగా వేలము వేయబడునని యిందుమూలముగా ప్రచురణము చేయనైనది. పాటపాడ దలచుకొన్నవారు యీ జిల్లాలోని యే లోకలుఫండు ఆఫీసాలు, యింజనీయరుగారి ఆఫీసులో గాని లేక సెంట్రల్ ఆఫీసులో గాని లేక జిల్లాబోర్డు ఆఫీసులో గాని దరఖాస్తుమీద తన సమాచారమును తెలుసుకొనవచ్చును.

ది 1-4-44 సం॥రం నందు వసూలు చేయబడు సుంకములు నూటికి నూరు చొప్పున హెచ్చింపబడిన విషయము పాటపాడదలచిన వారి ప్రత్యేక దృష్టిలోనికి తీసుకుని రావలసినది.

మరియు ఇంతవరకు రిపార్టుమెంటువారిచే నడుపబడిన తాడేపల్లిగూడెం సంత ఫీజు వసూలు హక్కు కూడా ది 3-1-45 తేదీన జిల్లాబోర్డు యింజనీయరుగారిచే వేలం వేయబడునని ప్రత్యేకముగా తెలియజేయదగినదైనది.

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఆఫీసు.

సం. గ్రంథి వెంకటరెడ్డి, అధ్యక్షులు.

గనోక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. అన్ని మందులు పాపులలో దొరకును.

-ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

FREE
CALENDAR 1945

With illustrated catalogue of Imperial New Gold and its ornaments is given away absolutely FREE. A sample set comprising of 4 pairs Bangles, 1 pair Ear ring, 1 locket and 2 finger ring is also offered to interested persons who apply before the concession is withdrawn.

IMPERIAL COMMERCIAL CO.,
Jullundur City.

10 (2-56)

వేణి హైర్ టానిక్

సమస్త తలవ్యాధులను నివారించి పట్టుకుచ్చులాటి నల్లని పెంట్రుకలను పెంచుటకు వేణి తలనూనె వాడుడు.

తయారీదారులు:
మోహన్ కెమికల్ వర్క్సు
(రిజిస్టర్డు)
బెజవాడ.

గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర బ॥ అష్టమి శుక్రవారము

1944 సం॥ డిసెంబరు 8 శుక్రవారం

సం॥ అ ప 10-4 ఉత్తర పూర్తి వర్జ్యం ప 2-10 మొ 3 56 వ.

బ॥ నవమి డిసెంబరు 9 శనివారం

సం॥ న ప 12-20 ఉత్తర ఉ 8-49 వర్జ్యం సా 6 8 మొ 7-54 వ

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర బ॥ అష్టమి శుక్రవారము

గాంధీజీ ఉద్బోధ

చరఖా సంఘ ధర్మకర్తలు ఆమోదించిన నాలుగు తీర్మానములకు గాంధీజీ తెలిపిన అర్థవివరణను కాంగ్రెసు నిర్మాణకార్యక్రమమును పునః కొనసాగించుటకు ప్రయత్నము జరుగుచున్న ఈదినములలో కాంగ్రెసువాదులందరు గమనించుట అత్యంతావశ్యకము.

సత్యాగ్రహ ఉద్యమము తలపెట్టుటకు ముందు, నిర్మాణకార్యక్రమమును ఒకశిక్షణావిధానముగ ఆయన ఎంచునని ఇపుడు ప్రత్యేకముగ చెప్పనవసరము లేదు. స్వరాజ్యమును గమ్యస్థానము చేరుటకు నిర్మాణకార్యక్రమము, సత్యాగ్రహము ఒక దీర్ఘయాత్ర వంటివి. దానికి అడ్డుదారులు లేవు. అంతేకాక స్వరాజ్యము, స్వయంసమృద్ధి రెండు ఏకకాలమునందే ఏర్పడవలెనని ఆయన తాత్పర్యము. ఇటు ఆర్థికస్వాతంత్ర్యము, అటు రాజకీయ స్వాతంత్ర్యము వేరువేరుకాలములందు సాధించుట కాక ఒకేకాలమునందు సాధించవలెనని ఆయన అభిప్రాయము. నిజమునకు రాజకీయస్వాతంత్ర్యము కన్న ఆర్థికస్వాతంత్ర్యమే పరమ ముఖ్యమని ఆయన ఉద్దేశము. ఎందువల్ల ననగా బ్రిటిషు ప్రభుత్వమునకు భారతదేశము మూలమున లభించు ఆర్థికప్రయోజనము అంతరించిన, బ్రిటను తనకు తానై రాజకీయాధిపత్యమును వదలుకొనసిద్ధపడును. అందువల్లనే నిర్మాణకార్యక్రమము చురుకుగా సాగించిన "రాజప్రతినిధియే మనవద్దకు వచ్చు"నని "భారతీయులపై అధికారము నెరపుట సాధ్యముకాదని ఆయన గ్రహించు"నని చెప్పెను.

ఇన్నాళ్లు కాంగ్రెసు అవలంబించిన కార్యక్రమము ఫలరహితమైన దని యెంచి, వచ్చినంతవరకు ప్రభుత్వాధికారమును చేపట్టిన బాగుండు నని అనుకొనేవారికి ఈకార్యక్రమము రుచించకపోవచ్చును. రుచించినంతవరకు ప్రభుత్వాధికారమును వహింపక పైదొలగి కార్యక్రమమును సాగించుట తాపసవృత్తిగా, రాజగోపాలాచార్యులుగారివంటి వారికి తోచుట సహజము. శ్రీ రాజగోపాలాచారిగారన్నట్లు దేశపునర్నిర్మాణమునకు ప్రభుత్వయంత్రము కన్న అనువైనది ఆయన కూలమైనది మరొకటి లేదనుట స్పష్టము. కాని ప్రస్తుత ప్రభుత్వయంత్రము అత్యావశ్యకమును సాధించుటకు ఉపకారిమగునా అన్న దే విచారించవలసియున్నది. ఆ విషయమున గాంధిజీకి ఎట్టి భ్రమలు లేవు. అది తెలుపుటకు, ఈ మధ్య రాజగోపాలాచారిగారు నాగపూరు విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసములో వెలిబుచ్చిన అభిప్రాయముకు జవాబు అన్నట్లుగ రాజప్రతినిధి సెక్రటరీకు వైస్రాయికు దృష్టులు నిగుడ్చుచున్నాము అని కూడ దన సౌచ్చరించెను. ప్రస్తుతము, ప్రభుత్వము రాజకీయ పరిష్కారమునకు దిగుననను ఆశ ఏమాత్రము ఆయనకు లేదు. ఆ అవకాశము ఏమాత్రమున్నప్పటికీ వేవెలు ప్రభువు సంభాషణావకాశమును కూడ తిరస్కరించి యుండెడివాడు కాడు. అంతేకాక భావిరాజ్యాంగములో పనిచేయుటను గురించి ఆయూపక్షములు ఇపుడే ఒడబడికకు రావలెననుమరతుకూడ పెట్టియుండడు. కాబట్టి కాంగ్రెసు నేతకులందరు ఈ నిర్మాణ కార్యక్రమమును ఇతోధికముగా సాగించుటకు మరీ తీవ్రకృషి సలుపవలసియున్నది.

గాంధీజీ ఆర్థికవిధానమునుయొక్క పటిష్ఠత్వమునుగురించికూడ సందేహములు, సంశయములున్నవారు లేకపోలేరు. అది పురాతనమైన విధానమని, ఆధునిక నాగరికతకు దూరమను సామాన్య విమర్శకు ఏవిధమైన ఆధారములేదు. దేశమునందున్న లక్షలకొలది గ్రామములు, స్వయం సమృద్ధమై, స్వయం సహాయులైయుండవలెనని ఆయన ఆశయము. ఇదికాక తమ నిత్యావసరము లన్నిటికి పట్టణములలో ఉత్పత్తిఅవుచున్న వస్తువులమీద, విదేశములనుండి దిగుమతిఅవుచున్న వస్తువులమీద ఆధారపడుటవల్ల వాటిరవాణాకు, సప్లయికి అడ్డువచ్చేసరికి గ్రామస్థులులైనవారు ఎన్ని ఇబ్బందులను గురికావలసివచ్చినదో ఇక్కడ వర్ణింప నవసరములేదు. గాంధిజీ చెప్పినట్లు నేడు మనదేశమున్న దుస్థితిలో ఇదివరకెన్నడూ లేదు. కాబట్టి, జీవితావసరముల ఉత్పత్తి కొద్దిపట్టణములలో జరుగుటకంటె ప్రాంతీయ పరిశ్రమలు నిర్మింపబడి, గ్రామములు స్వయంసమృద్ధి అయిన నేటి దుస్థితి పట్టియుండదు. అయితే ఈ విధానమును ఆశించుటవల్ల, ఇతర ప్రాంతముతో గాని, ప్రపంచముతో గాని సంబంధ ముండదని తలచుట తప్పని, ఆయన చెప్పిన ఈక్రింది వాక్యములవల్ల వ్యక్తము కాగలదు. "నేను బోధించే స్వయంసమృద్ధి సంకుచితమైనది కాదని మీరు గమనించవలెను. మరొకరి సొత్తులేకుండా విడిగా ఉండవలెనని నా ఉద్దేశముకాదు. గ్రామీణులు సాధ్యమైనంతవరకు స్వయంసమృద్ధిగా ఉండవలసినప్పటికీ, వాస్తవ ఉత్తరోత్తరా ఏర్పరుపు ఆశించుచున్న ఆదిలాసాబద్ధమైన సాంఘికవ్యవస్థకు అవసరమైన మానసిక చైతన్యమునుకూడ సాధించుటకు కృషి సల్పెదరు."

బ్రిటిషు మాజీరాయబారి మరణము

ఇద్దరు అమెరికా సోల్జర్ల అరెస్టు

లండన్, డిశంబరు 6

చుంకింగులో పనిచేసిన బ్రిటిషు రాయబారిగా పనిచేసిన సర్ ఎరిక్ టీన్మౌత్ గారు 70 వ ఏట బుధవారం మరణించారు. వీరి మరణ సందర్భంలో ఇద్దరు అమెరికన్ సోల్జర్లను స్కాట్లాండులోని అమెరికా స్థావరములలో నిర్బంధించారు. అమెరికను కోర్టువారి ఎదుట వారిపై నేరము మోపిస్తారు.

లాహోర్ కుట్రకేసు: ప్రీవికౌన్సిలు తీర్పు

లండన్, డిసెంబరు 6: లాహోర్ కుట్రకేసులో రాజద్రోహపై యుద్ధ సాగించి హత్యలు చెయ్యటానికి కుట్రసాగించిన నేరానికి కొందరికి ఉరిశిక్షను, పదిమందికి కఠినకారాగారశిక్షను విధించారు. కోర్టులో గారు 14 ఏళ్లు శిక్ష విధించారని ఇరతరులు వదలబడవలసి వున్నదని ప్రీవికౌన్సిలు వారు తీర్పు ఇచ్చారు. ప్రీవికౌన్సిలువారు తీర్పు ఇచ్చారు. 1930 లో కేసు ఇచ్చినప్పటికి కోర్టులో గారికి 24 సం॥ శిక్ష లభించినది.

వైస్రాయి-జిన్నా సంభాషణలు

గంటసేపు జరిగినవి

న్యూఢిల్లీ, డిసెంబరు 6: వైస్రాయితో జిన్నాగారు ఇవాళ ఒక గంటసేపు సంభాషించారు.

ఈ సంభాషణల పూర్వం జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను జిన్నాగారు ప్రచురించారు. డిసెంబరు 5 వ తేదీన పాతతరిన మూన్నిబట్టి మళ్లీ ఒక సారి చూడబోవటానికి జిన్నాగారు 11½ x॥ లడవనట్టే వైస్రాయి సంతోషిస్తారనీ, అయితే ప్రత్యేక విశేషమేమీలేదనీ మామూలుగా మాట్లాడకోవటానికేననీ వైస్రాయి ప్రయివేటు సెక్రటరీ జిన్నాగారికి వ్రాశారు.

జిన్నాగారు ఆరోజే ఈ సమాధానం పంపారు. "వైస్రాయిని ఆయన కోరిన ప్రకారం రేపు 11½ గం॥లకు చూడటానికి నేను సంతోషపడుతున్నాను".

పంజాబు కాంగ్రెసు శాసనసభ్యుల నిర్బంధం

లాహోర్, డిసెంబరు 5: పంజాబు కాంగ్రెసు శాసనసభ్యుల నిర్బంధాన్ని గూర్చి మరికొందరిపై వున్న ఆరోపణలూ శ్రీ భగవత్ రామశర్మగారు ఆసెంబ్లీలో విశేషాధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టగోరారు. స్పీకరుగారు దానికి అనుమతి ఇవ్వటానికి వీలులేదని నిర్ణయించారు.

కాంగ్రెస్ లక్ష్యం

1 వ పేజీ తరువాయి

రంగారావు: భూస్వాములు బ్రిటిషువారి పీడించుట అసాధ్యమనట్లు రయితులు వ్యవహరింపరలెనని మీరనుచున్నారు. రయితులు గైకొనవలసిన చర్యలలో సత్యాగ్రహోద్యమములు గాక యే ఇతర చర్యలు చేయుచున్నరు? తమ వోట్లద్వారాను, రాజకీయ పక్షములద్వారాను తమ పరిస్థితులను అభివృద్ధి పరుచుకొని భూస్వాముల అధికారములను తిగ్గించుటకు ప్రభుత్వంవారిచే ప్రవేశపెట్టింపదగిన శాసన సంబంధమైనట్టియు, పరిపాలనా సంబంధమైనట్టియు సంస్కరణలు యిందులో చేరియున్నవా?

శాసనోల్లంఘనము సహాయనిరాకరణము

మహాత్ముడు: ప్రజలకు అనగా రయితులకు రాజకీయాధికారము లేనప్పుడు శాసనోల్లంఘనమును, సహాయ నిరాకరణమును సాధనములుగా ఉపయోగింపదగునని ఉద్దేశింపబడెను. కాని రాజకీయాధికారము రయితుల హస్తగతమైన వెంటనే వారి యిబ్బందులు- వాని స్వరూప స్వభావము లెట్టివైనను, శాసనములద్వారా తొలగింపబడును. రాజకీయాధికార మంతయూ రయితుల హస్తగతము కాకపోవచ్చునని విస్మరింపరాదు. నాసమాధాన మేమనగా: ప్రజలందరు కలిసి కృషిచేసినప్పుడే దౌర్జన్యరహిత మార్గముద్వారా మనకు స్వరాజ్యము చేకూరును. ఈవిధముగా అందరు కలిసి కృషిచేయుటవల్ల స్వరాజ్యము సిద్ధించినయెడల రయితులు తమ ప్రాబల్యమును సెలవొల్పుకొనెదరు. తమ మాట నెగ్గునట్లు చేసికొనగలరు. కాని యిట్లు జరుగక, పరిమితమగు నియోజనాధికార ప్రాతిపదికపై ప్రజలకును ప్రభుత్వమువారికిని యేదో ఒకవిధమైన రాజీ జరిగినయెడల రయితుల క్షేమ లాభములను జాగ్రత్తగా కనిపెట్టియుండవలసి వచ్చును. శాసనసభ రయితుల క్షేమలాభములను రక్షింపజాలదని స్థిరమైనప్పుడు అమోఘమైన శాసనోల్లంఘనా స్త్రమును సహాయ నిరాకరణాస్త్రమును యెప్పుడుపట్టిన నప్పుడు వారు ఉపయోగింపవచ్చును. కాని చిరకాలము క్రిందట, 1922 సం॥ములో నేను చీరాల పేరాల సత్యాగ్రహోద్యమ సందర్భమున చెప్పియుండినట్లు, కౌగిలములమీదనుండు శాసనములద్వారా గాని, ఉద్రేకపూరితములగు ఉపన్యాసములలో చెప్పు ధీరవచనముల ద్వారాగాని ప్రజలు అన్యాయమును, పీడనమును యెదుర్కొనజాలరు. బాధ్యతరహిత పద్ధతులపై కట్టుదిట్టము శర్వరుచుకొనుట, క్రమశిక్షణము, త్యాగనిరతి యనునవి, పీడనమును, అన్యాయమును యెదుర్కొనుటకు ప్రబలమైన సాధనములు.

కార్మిక కర్షక ప్రజారాజ్యము

రంగారావు: జాతీయ ప్రభుత్వములును స్వతంత్ర భారత దేశములోను అధికారము పొలములలోగ, ఫాక్టరీలు మున్నగు స్థానములలోను పనిచేయువారి చేతులలో నుండవలెనని బొంబాయి అ. భా. కమిటీ తీర్మానము నిర్ణయించుచున్నది. కనుక స్వరాజ్యము సిద్ధించిన తరువాత ప్రజాసత్తాక కార్మిక కర్షక ప్రజారాజ్య స్థాపనమునకై కృషిచేయుటకు కాంగ్రెస్ కట్టుబడియున్నదని చెప్పవచ్చునా?

మహాత్ముడు: స్వరాజ్యము లభించిన తరువాతమాత్రమే గాదు; స్వరాజ్యసిద్ధి పూర్వముకూడ ప్రజాతంత్ర కార్మిక కర్షక ప్రజారాజ్యమునకు కృషిచేయుటకు కాంగ్రెసు ఆశయమై యున్నది. అ. ప్రె.

నరేంద్రమండలి వ్యవహారాలు

మూర్పేమీ లేదు

న్యూఢిల్లీ, డిశంబరు 6: సంస్థానాధీశుల కూటమిలోనూ బయటనూ జరిగినసంగతులు చూస్తే పరిస్థితిలో ఏమీ మార్పు కనిపించదు. ఇప్పుడు మరికొందరు ఢిల్లీ చేరిపోయారు. వైస్రాయినవ తిలో బస చేసిన భూపాలనవాబు, రాంపూరునవాబు బేరార్ (సీనియర్) మహారాజాగారలు స్వంతిండుల్లోకి వెళ్లారు. భూపాల్ నవాబు రేపు వెళ్ళనున్నాడు. వైస్రాయి పూర్వం అనుకున్నట్లే ఈవారంలో సంచారం పోనున్నాడు.

వైస్రాయి భవతి వీడకపూర్వం భూపాల్ నవాబు ఇంకా చాలాసేపు మాట్లాడాట్ట. కాని పరిస్థితి రేపు పోకడ లేమీ లేవు.

చేతులారా తెచ్చిపెట్టుకున్న ఈ స్థితిని గురించి నరేంద్రులు ప్రస్తావించనిష్టపడరు. అయితే రాజకీయపరిజ్ఞానమే హాజరయే వారు తమకూ రాజప్రతినిధికీ భేదశారదాలైన అంశాలు కొన్ని తడివి తేతడవచ్చు. ఈ సభలో యుద్ధానంతర పునర్నిర్మాణము మున్నగు విషయాలు అలోచిస్తారు. ఇప్పటి తగూలో ఇదికూడా ఒక అంశంగా ఉంది. యుద్ధానంతర పారిశ్రామికాభివృద్ధి, యంత్రాల దిగుమతి, విద్యాభ్యాసం, ఆరోగ్యరక్షణ మొదలైనవన్నీ చిన్నసంస్థానాల కూటాలు మొదలైన తగూలు విషయాలకు చెందినవే

రేపటిసభ ఉపక్రమిస్తూ అధ్యక్షుడు కాకతాళీయంగా మాత్రమే ఈతగూ ప్రస్తావిస్తాడు.

నరేంద్రమండలి అధ్యక్షునికి సభ్యులకూ నేటి రామకృష్ణడాల్మియా టీపార్టీ చేశారు. నరేంద్రుల గౌరవార్థం ఇదే ఆఖరిందు. రేపనింగువల్ల టీమాత్రమే ఇచ్చారు. వైస్రాయి కౌన్సిల్ సభ్యులు, నేపాల్ ప్రతినిధి, జిన్నాగారు, ఆయన చెల్లెలు మొదలైనవారు విందుకు వచ్చారు. సివిల్, మిలిటరీ ఉద్యోగులు కూడా వచ్చారు.

కార్యసమితి

న్యూఢిల్లీ, డిసెంబరు 6: నరేంద్రమండలి స్థానాసంఘంవారు ఏర్పరచిన కార్యసమితిలో భూపాల్, నవానగర్, వ్యాలియర్, బికనీర్, పాటియాలా ప్రభువులు సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రతిష్టంభన ఉన్నంతవరకూ నరేంద్రులు హితకోరి మెలకవగా ఉండటానికీ, ప్రతిష్టంభన నివారించే సమితం రాజప్రతినిధితో వ్యవహరించటానికీవని ఈ సమితిని నియమించారు.

డెయిలీ మెయిల్ కథనం

లండన్, డిసెంబరు 6: ఇక్కడ పత్రికల్లో భారతదేశవార్తలు గరుగా మొరటేజీలో ప్రచురించారు. నరేంద్రులకీ, వైస్రాయికీ తగూపడినసంగతి ప్రకటించారు. డెయిలీమెయిల్ విలేకరి జెస్సూబ్రాన్ చాలా ఆట్టహాసంగా ఇలావర్ణించాడు: 365 గురు నరేంద్రులు సమ్మెకట్టారు. లోకంలో ఇంత సుసంపన్నులు, సర్వస్వతంత్రులు మరి లేరు అని వీళ్ళతో సంబంధమండలి స్థాయిసంఘసభ్యులు. ఇది భారతదేశానికి ఎనుబ శాసనసభవంటిది. అందరూ రాజీనామా ఇచ్చారు. భూపాల్ నవాబు వైస్రాయితో మాట్లాడాడు. రాజీనామాలు ఉపసంహరించుకోకపోతే వైస్రాయి స్వాగతోపన్యాసం తప్ప మరి సభాకార్యక్రమం ఏమీ జరగదు. వైస్రాయి వ్రాసిన రెండు ఉత్తరాలవల్ల వీరు ఒక్కుమ్మడిగా రాజీనామా ఇచ్చారు. ఈ ఉత్తరాలలో నరేంద్రుల విశేషాధికారాలను హక్కులను భంగిస్తూ వ్రాశారట. నరేంద్రులు బ్రిటిషువారు చెప్పినట్లుచేయాలన్నారట. సంస్థానాల నిరంకుశాధికారం తగ్గించటం, యుద్ధానంతరం వీటిని యోగ్య ప్రభుత్వాలుగా చేయటం మొదలైనవి ఈ లేఖల్లో ప్రస్తావించారట. మహారాజు లేమో తమ అధికారం ఇంతతో అడుగంటుతుం దని భీతిల్లారట.

(యు. ప్రె. ఇం)

సప్రూ కమిటీ సభ్యత్వం

అంబేద్కర్ అంగీకరించలేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: బొంబాయి నుంచి గతరాత్రి ఇచటకువచ్చిన డాక్టర్ అంబేద్కర్ గారు సప్రూ కమిటీ సభ్యులనియామకాన్ని అధిక్షేపించుచూ తాను కమిటీ సభ్యులుగా నుండజాలనని వ్రాసినట్లు తెలుస్తోంది.

ఫజల్ ఇబ్రహీం రహీంతుల్లాగారు సప్రూ ఆహ్వానాన్ని అంగీకరిస్తూ వారికి జాబు వ్రాసినారు.

రాజాజీ అభిప్రాయము

గాంధిజీ ప్రోత్సాహంతో పని ప్రారంభించారు. గవర్నర్ సప్రూ కమిటీ నర్ణయాన్ని బ్రిటిషుప్రభుత్వం అయినా అంత తేలిగ్గా తీసివేయలేదంటూ రాజాజీ ఒక ప్రకటన చేశారు. దేశక్షేమాన్ని దృష్టియందుంచుకొని ధైర్యతతో వ్యవహరించగలవారే కమిటీ సభ్యులందరూ అన్నారు రాజాజీ. వీరి సలహాను నిరాకరించడం పరిస్థితి కష్టమే అని కూడా అంటున్నారు.

దక్షిణాది రైల్వేలు

ఏకంచేయడానికి ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, డిశంబరు 6: యు. యస్. యం. రైల్వేను, యస్. ఐ. ఆర్ రైల్వేను కలిపివేయడం గురించి ఇచట తీవ్రంగా ఆలోచనలు జరుగుతూ వున్నాయి. త్వరలోనే ఒకనిర్ణయం జరుగుతు దని కూడా తెలుస్తోంది.

గ్రీస్ పరిస్థితి

1 వ పేజీ తరువాయి

లు చెలరేగాయి. ముఖ్యంగా పిరియస్ లోని హోడ్రియాన్స్ఆర్చ్, జీస్ గుడి ఉన్న ప్రాంతాలలో.

నగరమధ్యానికి సమీపంలోని పోలీటెక్నిక్ స్కూలులో నిన్నటల్లా గ్రీసు పోలీసులకూ ఈలాస్ సైనికులకూ తీవ్రమైనయుద్ధం జరిగింది. రాత్రి టాంకులూ పాంట్రూపులూ ఈలాస్ సైనికులను అనుసరించి వెళ్లగా వైస్రాయి బ్రిటిషు సైన్యాలుకూడా ఇటువంటి చర్యలలో పాల్గొన్నాయి.

జనరల్ స్కోబీ ప్రకటన

'గ్రీసు ప్రభుత్వమూ, జనరల్ స్కోబీ చేసిన ఉత్తరువులన్నిటినీ ఉల్లంఘించి ఈలాస్ సైన్యాలు ఏథెన్స్ మధ్యానికి నోసుకుపోవడం సాగాయి. ఆందర్భంలో అవి పోలీస్ స్థానాలను చిత్తుకత్తుకాశాయి. కాపలాఉన్న బ్రిటిషు సైన్యాలపై పేల్పులు జరిపాయి' అని జనరల్ స్కోబీ ప్రకటనలోఉంది.

బ్రిటిషు సైన్యాలూ, గ్రీసు సైన్యాలూ ఇప్పుడు ప్రభుత్వం తరుపు రంగంలోకి దిగాయనీ, బ్రిటిషు టాంకులూ సాయుధ దళాల కారులూ, కాల్బలాలతో నిండినలారీలూ గ్రీసుపర్వత దళాలూ ఏథెన్స్నగర మధ్యానంచి పోరుభీకరంగా జరుగుతున్న మామముఖ్య ప్రాంతాలనుపోతున్నాయని కూడా ఆ ప్రకటనలో ఉంది

బ్రిటిషు పారాట్రూపులు నగర చౌరాలో ఉన్న కమ్యూనిస్టు ప్రధాన కార్యాలయంలో జొరబడ్డాయి. హోండ్ గ్రెనేడులతో సింహద్వారపుతలుపులను బద్దలుకొట్టి ఆపనిచేశాయి. దాదాపు నలభై మంది ఖైదీలుగా పట్టుబడ్డారు. వీరిలో చాలామందికి ఆయుధాలున్నాయి. ఒకసిద్ధాంత యంత్రములుకూడా ఉన్నారు. పక్కన ఇటీవలి పేల్పులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

సమ్మె పట్రాస్ రేవులోకికూడా వ్యాపించింది. అక్కడఉన్న దేశీయసైన్యంలోని నూరుమందినుంచి ఈలాస్ సైనికులు ఆయుధాలు లాక్కున్నారు. శాలోనికాలో పరిస్థితి విషమిస్తున్నదని వార్త.

బ్రిటిషు పారాట్రూపులూ, ఈలాస్ సైన్యాలకూ, ఈరోజల్లా జరిగిన యుద్ధంలో విమానాలుకూడా పాల్గొన్నాయని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు. ఈలాస్ సైన్యాలు పైరేస్ రోడ్డును, ఏథెన్స్నగర మధ్యానికి అరమైలు దూరంలో తెగగొట్టడానికి ప్రయత్నించాయి. పాపన్ డ్రో మూడుగాత్రులు శత్రు ఒక హోటలులో తలదాచుకోవడానికి వెళ్లారు. విమానాలు ఆహోటలుపైగా ఎగురుతూ పోయి జాపిటర్ నుడి సమీపంలో ఈలాస్ సైన్యాలు పొంచి ఉన్న కందకాలమీద కిరిపివ్వన దిగినాయి. ఈలాస్ సైన్యాలను అక్కణించి నీరాటి నడకముందే తమివేయాలనే ఉద్దేశంతోనే ఈ పని చేశాయి మొండిగా ప్రతిఘటిస్తున్న గ్రీసులపై ప్రయోగించిన జర్మన్లకు మరుతుపాకీ దెబ్బలు చుట్టుపట్ల లోగిళ్లు కంపించాయి

ఇంతకు పూర్వం, ఆక్రోపోలిస్కు కాపలాకాస్తున్న బ్రిటిషుదండుపై కాల్పులు జరిగాయి ప్రేక్షకులుకూడా పడ్డాయి.

జనరల్ స్కోబీ నిర్ణయం

లండన్, డిసెంబర్ 6: మళ్లీ ఎన్నికలు జరిగి, చట్టసమ్మతమైన సైన్యం ఉండేవిధంగా గ్రీసు ప్రభుత్వం పునర్నిర్మితమయేవరకూ తాను తన బాయశక్తులా చట్టసమ్మత ప్రభుత్వాన్ని బలపరస్తానని జనరల్ స్కోబీ గ్రీసు ప్రజలను ఉద్దేశించి ఒక ప్రకటన చేశాడట ఈ సంగతిని కైరోరేడియో ప్రకటించింది.

తగాదాకు మూలకారణం

గ్రీసు ప్రభుత్వానికీ, కమ్యూనిస్టు, ఈఎమ్ పక్షస్థులకూ తగాదా రాకడానికి ఈలాస్ను రద్దుచేయాలనే విషయం కారణం కాదనీ, ఫాసిస్టులూ, రాయలిస్టులూ ఈపక్షపు ఏర్పరచిన సైన్యాలను రద్దుచేయడానికి కూడా ప్రతిఘటన ఎక్కువ అవడమే కారణమనీ తెలుస్తోంది. ఇదికాక, ఈలాస్తో పోరాడే నిమిత్తం జర్మనులు ఏర్పరచిన సైన్యాలుకూడా ఉన్నాయట. కమ్యూనిజంపై పవిత్రయుద్ధం సాగించేమిషతో వారు నీచేని ఏర్పర్చారట వీటిని కూడా మాచీయావనట్లు పదిలిపేయాలని ప్రభుత్వవర్గంవారి అభిప్రాయమట.

ఇదన్నీ ఉండేటట్లయితే, నియంతృత్వ స్థాపకు ఇవి అవరా అవుతా యనీ, యుద్ధానికి పూర్వంకంటె తప్పకు ప్రజాసమ్మతి లేదేనుక తోడ్పడతాయనీ ఈఆక్ పక్షం వారిభయం.

పరాధీన ప్రజల స్వాతంత్ర్యపోరాటం

మహాత్ముని వైఖరి

మద్రాసు, డిశంబరు 7: శ్రీ ఆచార్య రంగాగారు గాంధిమహాత్ముణ్ణి సందర్శించి సామ్రాజ్య పద్ధతిలోనుంచి తప్పించుకొని బయటపడడానికి ప్రపంచములో కర్షకులూ ఇంకా ఇతర బాధితజనులూ తిప్పెట్టిన ఉద్యమాలన్నీ హిందూజాతీయ ప్రభోద్యమానికిన్నీ ఉన్న సంబంధాన్ని గురించి చర్చించినారు. ఈ సందర్భములో శ్రీ ఆచార్య రంగాగారు వేసిన ప్రశ్నలను గాంధీమహాత్ముడు ఇచ్చిన సమాధానాలను ప్రకటిస్తున్నారు.

రంగా—పరసామ్రాజ్యాల ప్రజలందరూ పరస్పరం దగ్గరకుచేరి వారివారి ఆనుభవాలను చెళ్లబోసుకొని వారివారి స్వాతంత్ర్య పోరాటానికి ఒకరికి ఒకరు సహాయం చేసుకోడం మీరు అంగీకరిస్తారా?

గాంధీజీ—అవును. పరసామ్రాజ్యాలప్రజలు అనే శబ్దము తప్పు "పీడిత ప్రజలు" అనడం కొంతవరకూ సరిపోతుంది తమదేశము నుంచి మరొక దేశంపోయిన వారిని ఇంగ్లీషులో పరసపోయినవారు అని అన్నారు.

రంగా—ప్రపంచములో సామ్రాజ్య విధానాన్ని మీరు ఎదురుబడ్డి నిలిచినారు. 40 కోట్ల హిందూ దేశప్రజలనే కాకుండా ఆఫ్రికా చైనా మొదలయిన దేశస్థులను, రెడ్ ఇండియనులు, ఇంకా ఇతర శ్వేతేరజాతులను ఉద్ధరించడానికి మీరు ఇట్లా చేస్తున్నారని మేము అనుకోవాలా ఒప్పేనా?

గాంధీజీ: ప్రభుత్వంవారి నిర్బంధములో ఉన్నప్పుడు నాకూ వారికీ జరిగిన ఉత్తరాలలో ఈ విషయం స్పష్టముగా ఉంది.

రంగా: పరసామ్రాజ్య ప్రజాస్వాతంత్ర్యోద్యమమును మీరు ఆశీర్వదించవలెను. ఈ సందర్భములో పరిశోధనచేసి పరస్పరము అభిప్రాయములు తెలియజేసుకొంటూ ఈ ఉద్యమాన్ని అభివృద్ధి చేయవలెనని మేము అనుకొంటున్నాము. మా స్నేహితులున్నూ మీ అనుయాయులు అయిన అనేకమంది ఇంగ్లాండులోనూ ఆఫ్రికాలోనూ వెస్టిండీస్లోనూ ఈ అభిప్రాయముతో ఉన్నారు. ఇప్పటికే రిజినాల్డ్ రెనాల్డ్స్, ఏ. జి. ప్లాక్, కెన్యట్టా మొదలయినవారు పరసామ్రాజ్య ప్రజా మోక్షంకోసం మీ పద్ధతులతో పని సాగించినారు.

గాంధీజీ:—బాగాఉంది అనే చెప్పదలచినాను. కాని దీని సంబంధబాంధవ్యము నేను బోధపరుచుకొనవలెను.

రంగా: ఈనాడు ప్రపంచములో సేద్యంచేసుకొనిజీవించేవారిని పారిశ్రామిక దేశాలవారు కొల్లగొడుతున్నారు. వారు వారి సామ్రాజ్యయంత్రముతో ప్రపంచములో ఉన్న అన్ని మార్కెటులను ఆర్థిక సంపత్తునూ స్వాధీనముచేసుకొన్నారు. డబ్బు మూకకపు పద్ధతితో బంధించివేసినారు. ప్రపంచానికి ముఖ్యాధారపదార్థాలను పండించే కర్షకులను కొల్లగొట్టడం తొలగించవలెను అని మీరు తలపెట్టినారు అని మేము అనుకొంటున్నాము. ఇది నిజమా, అబద్ధమా?

గాంధీజీ: శాఖాచ్ఛేదము - మూలచ్ఛేదము కావలెను.

రంగా: ప్రపంచములో ధనస్వామ్యము సామ్రాజ్య విధానము పోవలెను అని పరసామ్రాజ్య ప్రజాపోరాటములో మన ఇండియా అగ్రగామి అని మేము అనుకొంటున్నాము.

గాంధీజీ: నేను అట్లాగే ఆశిస్తున్నాను.

డిటెన్యూలు విడుదల

మదరాసు, డిశం 7: మదరాసు ప్రభుత్వంవారు యీ దినము డ

కోమలాదేహానికి
మృదువైన, పరిశుభ్రమైన
సబ్బును వాడాలి

పిల్లల కోముల దేహానికి, ఉంచవలసినదానితో చేసిన కాంతి సబ్బును మించినది లేదు. పరిశుభ్రత, సౌకుమార్యం చేకూర్చడానికి ఇది అనేక శతాబ్దాలుగా పేరుగాంచినది.

కాంతిసబ్బు మీకుకూడా అనువైనదే. దీని సుగంధం, శరీరంలోని సూక్ష్మరంధ్రాలను అణచివేసే మాలిన్యాన్ని తొలగిస్తుంది.

కాంతిసబ్బు వాడితే కలిగే సుఖం మీకళ్ల ఎదుటే కనిపిస్తుంది.

కాంతి సబ్బు దీనిలో ఇంతసంబంధమైన కావ్యు చేరలేదని గుర్తించండి.

Manufactured by SWASTIK OIL MILLS LTD. BOMBAY. 15

నేల్సుడిపో : 158 బి. బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

హిందుస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణము.

సంవత్సరాంతిమ మాసములో సాధ్యమైనంత హెచ్చు వ్యాపారమును ప్రీమియములతో సహా పంపవలసినదిగా ఏజెంటు, ఆర్గనైజరు, సోదరు లందరినీ హెచ్చరించడ మయినది.

లెఖ్ఖలు సరిగా ది 31-12-44 తేదీతో ముగింపబడును.

ఆ తేదీలోపుగా పూర్తి ప్రీమియము మొత్తములతో వచ్చిన వ్యాపారమే యీ సంవత్సర వ్యాపారములో తీసుకొనబడును.

బందరు, తేది 5-12-44. } తాడేపల్లి శ్రీరాములు, మేనేజింగు డైరెక్టరు.

కొహ్లు! కొహ్లు!! కొహ్లు!!!

ఎక్స్పెల్లర్లకు బదులు



బోరిచూ, సార్సా, నువ్వులు మొదలైన ఏరకం నూనె విత్తులనుండి అయినను 12గంటలలో 8½ మణుగులు నూనె తీయును. ఎలెక్ట్రిక్ మోటార్ నుండిగాని ఆయిల్ ఇంజను నుండిగాని 10 హెచ్. పి. తో పనిచేయును. కొయ్య గానుగులతో తయారైన నూనెవగైరాలకంటె దీనితో తయారైననూనెలు ఎక్కువ మేలురకంగావుండును. మా కొహ్లు యంత్రములు ఇండియాలో అనేకచోట్ల పనిచేయుచున్నవి. పూర్తివివరములకు వ్రాయుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. (PUNJAB).

నాజూకు ప్రజలు ఎప్పుడు మా బట్టలనే కోరుతారు

తువాళ్లు

ప్రక్కగుడ్డలు

మంచి డిజైనులు
నయనానందకరమగు పేడులు
అద్భుతమైన రంగులు

మోహన్ రాం అండ్ కంపెనీ

రాంనాడ్ రోడ్ : : : : మధుర.

దిగువచోట్ల గూడ దొరకును:

ఈశ్వరలాల్ స్టోర్సు, మహాల్ పడమటిపోకిట్ స్ట్రీట్, మధుర.
మనోహర్ స్టోర్సు, యీస్టు వేలిపీథి, మధుర.
చంద్రశేఖర్, స్వదేశీ స్టోర్సు, సౌత్ మాడీవీథి, మధుర.
మురళీ క్లాత్ స్టోర్, యీస్టు వేలిస్ట్రీట్, మధుర.
కాముగ్రేసు చెక్ స్టయిల్సు, యీస్టు మాడెట్ వీథి, మధుర.

జాబులు ఆంగ్లీషులో గాని అరవములో గాని వ్రాయుడు.

HONEY
Naturestonic
FOR YOU & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

Ashoka FOUNTAIN PEN INK
అశోక పౌంటెన్ పెన్ఇంకు
రత్నా, టాయిలెట్ బర్కస్ & కం. 3.శేషు ముదలి వీధి, G.T. మద్రాసు.

కాంగ్రెసు ఎసెంబ్లి

శ్రీ కల్లూరు సుబ్బారావు ఉపన్యాసం

మదనపల్లి, డిసెంబరు 5: శ్రీ కల్లూరు సుబ్బారావుగారు నిన్నటిదినంసాయంత్రం వైశ్యహాస్టల్లో సమావేశమైన మదనపల్లి కాంగ్రెసువాదుల సభలో ఉపన్యసిస్తూ కాంగ్రెసు సేవకులలో స్వార్థత్యాగములూ, సత్యం అహింసను నమ్మి దేశానికి ప్రాణములనైనా అర్పించుటకు సంసిద్ధులైనవారు జిల్లాకు 50 వంతి కావలెనని చెప్పిరి. యువకబృందము యీ పట్టున జాతీయ సంరంభానికి ముందుకు నడవవలెనని ఉద్బోధించిరి.

కమ్యూనిస్టులు ఎంతేవగలూ సామ్రాజ్యంతో సహకారం సల్పుతూ జాతీయ ప్రభుత్వం కావలెనని ఆందోళనచేస్తూవుండుటో, ఎంతకష్టాలూ నేటి యుద్ధమును ప్రజాయుద్ధమని అనుటో అంతేకష్టకరమైనదని కాంగ్రెసు నియోజకవర్గములందు చేర్పరాదని హెచ్చరించిరి.

బీదకాంగ్రెసు సేవక కుటుంబాల సంరక్షణార్థం ఒక జాతీయ కాంగ్రెసు సేవకుల నిధిని యేర్పాటు గావించవలెనని కోరిరి. సర్వ కమిటీని ఆహ్వానిస్తూ దేశస్వాతంత్ర్యం అతిస్వల్పకాలంలో చేకూరగలదని చెప్పిరి.

శ్రీ కూర్మాం నూలు కరువు

అధికారులకు మహజరు

శ్రీకాకుళం, డిసెంబరు 4: ఈ తాలూకాలో తుపాను వచ్చినప్పటినుండి కరువు బాధలగూర్చి పత్రికలలో పడుతునే వుంది. కాని తిండికరువుతో బాటు నూలుకరువుకూడా వచ్చి అనేకమంది పనులులేకుండా నానా బాధలు పడుతున్న విషయం అంతగా ప్రచారం కాలేదు. శ్రీ కూర్మాం ప్రాంతాల మత్స్యకారులు గ్రామంలో చేపలుపట్టు వారి వలలు తుపానులో చెడినపిదప తిరిగి వలలు అల్లుకొనుటకు నూలు దొరకుట లేదు. రెండు మూడు వందల మగ్గములు పనిలేక నిలిచిపోయినవి. వారంతా విశాఖపట్నం జిల్లా కలక్టరయిలు కమిషనరుగారికి మహజరు పెట్టుకొనిరి.

నూలు యిపుడు కంట్రోలు చేయబడింది. లైసెన్సుపొందినవారే నిర్మయిస్తారు. వారు కొద్దిమంది నరసన్నపేటలోను, శ్రీకాకుళంలోను ఉన్నారు. చేపలవారు, పాలెగాండ్రు పది, ఇరవై మైళ్ల దూరాన ఉన్న పైపేడు స్థలాలకు పోయి కొంచెమున్న తగినంత నూలు క్రమమైన ధరలకు దొరకక, ఒకవూరునుండి యింకోవూరికి త్రిప్పబడుచున్నారు. వలల మరమ్మత్తుగాని, వస్త్రాల నేతకుగాని నూలులేక వందలకొలది కుటుంబాలు జీవనోపాధిలేక ఇక్కట్టు పడుచున్నారు.

నూలు కంట్రోలు లేక పూర్వం కూర్మాం గ్రామానికి 5 మైళ్ళలో నున్న గారగ్రామం పంతలో నూలు దొరికేది. నేతగాండ్రకు, పల్లెవారికి ఎట్టి కష్టముండేది కాదు. ఇపుడట్టి అవకాశం లేక దూరం పోయినా దొరకుట లేదు. ప్రభుత్వంవారే కంట్రోలు చేసి, అన్ని ప్రాంతాలకు నూలు సప్లయిచేసే పూచీ పెట్టుకున్నారు గనుక, యీ పేదపాటకపు జనానికి చేయవలసిన నూలు లభించే యేర్పాటులు చేయించుటకు నుంచిది. అందుచే శ్రీ కూర్మాంలోనే ఒక లైసెన్సుదుకాణం ఏర్పాటుచేసిన చాలా సరుపోయునని అధికారులకు విన్నవించబడెను.

శ్రీ ఓరుగంటి నరసింహమూర్తిగారు కడపటి పక్షం దినములనుండి చెన్నపురి ఆంధ్ర మహాసభలో యోగాసనముల గూర్చియు భక్తిని గూర్చియు 11 ఉపన్యాసముల నిచ్చిరి. 5 వ తేది కడపటి ఉపన్యాసం జరిగినది. చెన్నపురి ఆంధ్ర మహాసభవారు రూ 116/- వ్యవసాయశాఖ డైరెక్టరు బి. వి. నాయుడుగారు రూ 100/- మురికొండరు ఛిన్న మొత్తములు మొత్తం రూ 300/- శ్రీ నరసింహమూర్తిగారికి మహాసభ పక్షమున ఇచ్చిరి.

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణపు
కడుపులోని
వ్యాధులకు
ఏవయస్సువైనను
చిరపాయకరమైనది.

70ఏండ్లకుపైగా పేరొందినది
కమిట్టు లందరివద్దను, బజార్లలోను దొరకును.

కడపకు కొత్తరైలు మార్గాలు

మలేరియాకు 3 వేల రూపాయలు

కడప, డిసెంబరు 5: జిల్లా అధికారుల సమావేశం జిల్లాకలెక్టరు అధ్యక్షతను జరిగింది యుద్ధానంతరం పునర్నిర్మాణ కార్యక్రమాన్ని గురించి యోచించారు.

ధర్మవరం, పొరుమామిల్ల, పులివెందల, ఎర్రగుంట ప్రొద్దుటూరు, కోడూరు పట్టు మీదుగా నంద్యాలకు ఒక రైలుమార్గమున్నూ, బెంగళూరు, కోలారు, పుగనూరు, మదనపల్లె, రాయచోటి మీదుగా కడపకు ఒక రైలుమార్గమున్నూ ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు మీదుగా ఒక రైలుమార్గమున్నూ వేయవలెను అని తీర్మానించినారు.

కడపలో వెంటనే ఫస్టుగ్రేడ్ కళాశాలను నెలకొల్పవలెను.

ప్రభుత్వంవారి మెగ్యాలు ప్రకారమే ధాన్యం సేకరించి మిలాదారు ఉత్పత్తిదారులకి పదిలిపేయవలెను అనే తీర్మానాలున్నూ చేసినారు

మలేరియాకు రు 73000

కడపలో మలేరియా నిర్మూలనానికి కలక్టరుగారి సలహాను అనుసరించి ప్రభుత్వం వారు రు 73000 లు ఖర్చు చేయడానికి మంజూరు చేసినారు. ఈ పనిని వెంటనే ప్రారంభించడానికి కలెక్టరుగారు ఉత్తరవులు చేసినారు.

హరిజన సంఘం

కడపజిల్లా హరిజనసంఘంవారి సమావేశానికి జిల్లాకలెక్టరు పెట్టూరుగారు అధ్యక్షతవహించినారు. దండు చిన్న చౌకు గ్రామాలలో హరిజనుల బావులను పరస్పరము చేయడానికి 1945-46 లకు అంచనా వేసిన రు 2125 లను మంజూరు చేసినారు. సిద్ధవటం తాలూకాలో హరిజనుల ఉపయోగార్థం రెండు బావులను కొత్తగా త్రవ్వించడానికి ఎస్టిమేట్లు పంపించవలసింది అని తహశీల్దారుగారికి కోరారు ప్రొద్దుటూరు తాలూకాలో క్రైస్తవులు ఇళ్లు కట్టుకోడానికి స్థలాలు ఏర్పాటు చేయవలసింది అని తహశీల్దారుగారిని కోరినారు.

విందు

4 వ తేదీ సాయంకాలం 5 గంటలకు భీమవరం పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ గరిమెళ్ల నరసింహమూర్తిగారి బదిలీ సందర్భాన ఆఫీసు సిబ్బంది అల్పాహారసంతర్పణ. ఫలాహారానంతరము భీమవరం యింపీరియల్ బ్యాంకు ఏజంటుగారగు శ్రీ కూర్మా సాంబశివరావుగారి అధ్యక్షతను సభజరిగింది. సభకు గ్రామంలో పెద్దలు విచ్చేశారు. జనాబ్ అమానుద్దీన్ సాహెబ్ బహదూర్ (రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు) శ్రీ రాయసం వెంకట్రామయ్యగారు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ సుంకర కనకంగారు మరితరులు శ్రీ నరసింహమూర్తిగారు భీమవరంకు కొద్దికాలములో చేసిన ఉపకారము గురించి మిక్కిలిగా శ్లాఘించుచూ ఉపన్యసించారు.

విశాఖకు త్రొత్త డి. ఎస్. పి.

విశాఖపట్నం జిల్లాలో అడిషనలు జిల్లా పోలీసు సూపర్నెంటుగ ఇ. ఎల్. కాక్సు గారిని నియమించిరి. ఆ స్థానానికి ఖాళీగ నున్న ఎ. నజీరుద్దీనుగారిని నియమించిన ఉత్తరువు రద్దుచేయబడెను.

* * *

కృష్ణాజిల్లా తాశీల్దారు ఎం. పార్థసారథిగారిని నెల్లూరుజిల్లా కమర్షియలుటాక్సు ఆఫీసరుగ టి ఎ. శ్రీనివాసాచారిగారిస్థానే నియమించిరి. ఆచారిగారు సెలవు తీసుకొనిరి.

లోటుజిల్లాలలో రేషనింగు

మదరాసు, డిసెంబరు 6:

రాష్ట్రీయ ఆహార సలహా సంఘం స్ట్రిట్లీ గారిఅధ్యక్షతను డిశంబరు 4 వ తేదీన జరిగినపుడు, విశాఖపట్నం, కోయంబత్తూరు, టిన్నెవెల్లి, రామనాడు, దక్షిణ కనరా లోటు జిల్లాలందు అమలు జరుపదలచిన రేషనింగు విధానం వివరములను సివిలు సప్లయిసు కమిషనరు బోధపరచెను. ఆ జిల్లాలలో నున్న ధాన్యసంతా కోతలవగానే ప్రభుత్వంవారు తీసుకొని, తరువాత అందరికి పంచాలని సర్ పి. టి. రాజుగారు సూచింపగ, అట్టు చేయుట సాధ్యం కాదనియు, ఉత్పత్తిదారులకు తండికి, కూలీలు ఇచ్చుటకు సరిపడా వుంచి, మిగిలింది ప్రభుత్వంవారు కొంటారనియు చెప్పిరి.

మలబారు దేవాలయములకు రేషనులు చాలవని తెలుపగా దేశంలో ఏ దేవాలయపుడు దేవాలయములకు గృహదేవుడు జాలుని కమిషనరు తెలిపెను.

వ. ఇ. ప్రజలకు గోధుమలు పండుకోసం సేద్యపరుట ప్రదర్శనాలు ప్రచారం జరుగుచున్నదనియు, మదరాసు నగరానికి సింగపూరు ప్రస్తావించండి ఆవులను తెప్పించునపుడు పాలు యెక్కువ లభించగలవనియు అధ్యక్షులు తెలిపిరి. అని ప్రభుత్వ ప్రకటనయందు తెలుపబడెను.

త్రాగుడు ఫలితం

కర్నూల్ సమీపంలో నరహత్య

కర్నూలు, డిసెంబరు 5: పేదరకములు వారు 1. పెంటయ్య, 2. మొరన్న, 3. పెద్దఅయ్యన్న, 4 రామన్న, 5. పెద్ద అబ్బోలి, 6. చిన్నఅబ్బోలి, 7 నాగన్న అనేవారిని పోలీసువారు అరెస్టుచేసి నరహత్యానేరముకడగానూ చార్జి దాఖలు చేశారు.

నవంబరు 27 వ తేదీన ఈ ఏడ్గురు మూకలకలిసి పెద్దపాడు అనే గ్రామానికి కల్లు త్రాగపోయినారు. కల్లుత్రాగి తిరిగి వస్తూ ఉండగా వారిలోవారికి వివాదాలు వచ్చినవి. అవాదన ముదిరింది. వీరందరూ టి. నాగన్నను పట్టుకొని తన్నినారు. అతడు చచ్చిపోయినాడు. వీరందరూ భయపడి పోయినారు. హంద్రీనదిదగ్గిర ఆ శవాన్ని పాతిపెట్టారు ఆ రాత్రి వాకి ఇంకా భయం కలిసింది. తిరిగి అక్కడికి పోయి ఆ శవాన్ని పెల్లగించి బయటికితీసి కడప కర్నూలు కాలవలలో పారవేశారు. టి. నాగన్న కనబడనందువల్ల పోలీసులు దర్యాప్తు చేశారు. పై ఐదుగురిని అరెస్టుచేసి, రికార్జినదంతా వారూమ్మలములలో చెప్పారు. శవాన్ని వెతకడానికోసము కాలవంట కడపవరకూ పోలీసులను పంపించారు ఇంతవరకూ శవము దొరికినట్లు వర్తమానం రాలేదు.

వీరవాసరంవద్ద దారుణ హత్య

కల్లుగీత తగాదా ఫలితం

భీమవరం కాపురస్తుడు బొంతు నరసింహమూర్తి అనే కెట్టిబల్లీ కులస్తుని 28.11-44 న ఎవరోచంపి, వీరవాసరం గ్రామసమీపమున కాల్వగట్టన పడలివేశారు పోస్టు మార్టమ్ కొరకు శవము భీమవరం తీసుకు వచ్చారు. పోలీసువారు యీ సందర్భమునూ పి. వెల్లాల, కె. కూర్మయ్య, మా. కృష్ణమ్మ, యం. అప్పారావు, యం. సుబ్బారావు అనువారలను అరెస్టుచేశారు. కల్లుగీత విషయంలో తగాదాలవల్ల జరిగినదని అనుమానిస్తున్నారు.

ఉరిశిక్ష తప్పించారు

కామరాజపురం వాస్తవ్యుడైన కరుపన్న కుటుంబక్ 31-11-1931 తేదీన మామగారినిచంపి పరారైనాడు 1-7-1944 తేదీన 13 ఏండ్లతరువాత సుప్పలాపురంలో వాణ్ణిపట్టుకొని పోలీసుకేసు పెట్టారు. మధుర సెషన్సుజడ్జి హత్యకేసుకి ఆతనికి ఉరిశిక్షవేశాడు. మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తులు, న్యాయమూర్తి స్వామిఅయ్యర్ గారలు ఉరిశిక్షను ద్వీపాంతరవాసశిక్షగా మార్చారు. శ్రీ పి. ఎస్. కైలాసం ముద్దాయితరపు వాదించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

బళ్లారిని చేర్చరాదని తీర్మానం

బళ్లారి, డిసెంబరు 6: నిన్న జరిగిన బళ్లారి జిల్లాబోర్డు సమావేశములో, శ్రీ మూచాని సోమప్పగారు తెచ్చిన తీర్మానము: "బళ్లారిజిల్లాను ఆంధ్ర విశ్వకళాశాలవత్తులో కలుపుటకు జిల్లాబోర్డు అంగీకరించుటలేదు" అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను; నల్గురుమాత్రము వ్యతిరేకముగా ఓటుచేసిరి. ధార్వాడ కర్ణాటక విద్యావర్ధకసంఘంవారి సేవేసింగు కమిటీలో "కన్నడ జిల్లాయను బళ్లారి"ని ఆంధ్రవిశ్వకళాపీఠవత్తులో చేర్చుటను గట్టిగా చదువుచున్నారనెడి తీర్మానము కాదింపబడినదని, సదరు కమిటీ కార్యదర్శిగారి బోర్డు అధ్యక్షుడికి వ్రాసినజాబును బోర్డు అజెండాలో పెట్టుట అశాస్త్రీయమనియు, నిబంధనల ప్రకారము 10 దినముల వ్యవధి నిచ్చిన తీర్మానములు మాత్రమే సమావేశములో తిరస్కరింపతగినవనియు, యీ విషయమును వాయిదా వేయవలెననియు, రాబోవు సమావేశములో తీర్మానము ఏమో అజెండాలో తెలిపి పిమ్మట నిర్ణయమునకు రానగునని యు చెప్పిరి.

చెక్క చెన్నప్ప, సోమప్ప, అధ్యక్షులు (డాక్టరు నాగనగౌడుగారు) కర్ణాటక కార్యదర్శి ఉత్తరమును అజెండాలో పెట్టుట సక్రమమే ననిరి. నెంబరు తెచ్చిన తీర్మానపు నకలును అజెండాలో పెట్టకపోవుట పొరబాటనిరి. అందుచేత ఆ తీర్మానమును తిరస్కరించు అవసరము లేదనిరి. కాని కర్ణాటక కార్యదర్శి ఉత్తరమును బోర్డువారు ఆలోచింపవచ్చుననిరి. నిబంధనకు వ్యతిరేకముగా ఇట్టి తిరస్కారోక్తిమను తీర్మానము తెచ్చుట అసమంజసమని వెంకటసుబ్బారావుగారనిరి.

లానిక్కి, కరిబసవన గౌడు గార్లు విషయచర్చను వాయిదా వేయవలెననిరి. గోవిందదాసు, ఎం. ఎల్. ఏ, గారు కూడా వీరిని సమర్థించిరి.

చర్మవ్యాధులకు ప్రపంచమున గొప్ప ఔషధము

జాంబక్, యెక్జిమా, కురుపులు వగైరాలను పారద్రోలును.

చర్మవ్యాధులు గాయములను మాన్పుటకు జాంబక్ ప్రపంచములో అమోఘమైన మందు

ఈ అయింటుమెంటును కత్తిగాట్లమీద గాని లేక వ్రణముమీద గాని రాచిన, సుఖముగాను త్వరగాను మాన్పును. జాంబక్‌లోని విలువైన మూలికలనూనెలు త్వరగా రక్త నాళములలోనికి యింకి బాధను, రక్తము కారుటను మాన్పును. జాంబక్ గాయమును మచ్చలేకుండా మాన్పును.

ఏజంట్లు:—మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్ నే వాడుడు.

ZAM-BUK

ఇందులో జంతువుల క్రొవ్వు లేదు.

తక్కువ ప్రీమియములకు అధిక లాభములు



ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు. మచిలీపట్టణము—భారత దేశమునందు అంతటను ఆఫీసులు కలవు

అతి తక్కువ వ్యయములు కలిగి (12% మాత్రమే) అతి సమర్థతగల నిర్వాహణానుభవమున్న ఈమా కంపెనీ

అమలులోనున్న వ్యాపారము రు. 2,50,00,000
ఆస్తులు రు. 55,00,000

నిర్వ. నివాసము మెదలని మా ప్రాస్పెక్టు పీమంసు వూరిం వివరములు ప్రాయుడు.

ఆర్గనైజర్లకు, ఇన్స్పెక్టర్లకు ఉద్యోగ అవకాశములు గలవు. వివరములకు రాయుండి.

బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., తంబుచెట్టి వీధి, మదరాసు.

1944 ఏప్రిలు 1 నుండి 1944 జూలై 1 వరకు

15,50,00,000 రూపాయలు

3% విక్టరీలోన్

1957 కు మదుపు పెట్టబడినవి.

మూడు నెలలలోపున 15½ కోట్లధనమును ఇండియా దేశప్రజలు ఈ ఋణపత్రాలు కొనడంలో పెట్టబడి పెట్టారంటే, ఇప్పుడు లభ్యమయ్యే సర్వోత్తమమైన పెట్టుబడి పద్ధతి ఇదే అని స్పష్టంగా ఋజువవుతున్న దన్నమాట.

ఇందువల్ల మీకుకలిగే గారంటీలు

1. మీ డబ్బుకు ఎట్టి ఫర్వా లేదు ఈ ఋణపత్రాలలో మీరుపెట్టే ధనము 1957 సెప్టెంబరు 1-వ తేదీనాడు మీ జతలు మీకు నాపసు ఇవ్వబడునని గ్యారంటీ ఇస్తాము. దీనికి మీదేశ ఐశ్వర్యంయొక్క ప్రాపు ఉన్నది. మీ డబ్బు విలువ ఎన్నడు తగ్గిపోదు.

2. మీకు ఆదుర్దా ఉండనక్కర లేదు మీరు పెట్టిన ధనముకు రావలసినవడ్డీ లాభం గురించి మీరు సంశయింప నక్కరలేదు. నూటికి సంవత్సరమునకు 3 చొప్పున వడ్డీ, అర్ధసంవత్సరాని కొకమారు చొప్పున ఇస్తారనే గ్యారంటీ ఉన్నది. మీరు కోరే ప్రకారం వడ్డీ పత్రాలు క్రమం తప్పక, సరిగా, మీకు పంపి వేయబడును.

3. పెట్టుబడి స్వాతంత్ర్యం మళ్ళీ ప్రకటన చేసేవరకు, ఎట్టి పరిమితి లేకుండ, ఎంత మొత్తమైన ఈ ఋణపత్రాలలో మీరు పెట్టవచ్చును.

4. నగదు చేసుకొనే స్వాతంత్ర్యం మీకు వెంటనే డబ్బు కావలిస్తే మీ ఋణ మొత్తం మీకు వాపసు వచ్చే వాటికిముందే, ఏ నాడైన మీరు మీ సెక్యూరిటీ పత్రాలను బజారులో అమ్మి రొక్కం తీసుకోవచ్చును.

ఈ ఋణము గురించి పూర్తిగా తెలియగ మీకు కావలసినవారు
1. ఈ ఋణపత్రాలు కొనుట కిక్కడ ఇవ్వబడును. 1957 సెప్టెంబరు 1-వ తేదీ మీ సొమ్ము మీకు వాపసు ఇస్తాము.
2. ఈ ఋణపత్రాలు ఉచితముగా పంపబడు పద్ధతి
3. అర్ధసంవత్సరానికొకమారు వడ్డీ చొప్పున మీకు వడ్డీ పత్రాలు పంపబడు 1957 సెప్టెంబరు 1-వ తేదీ వరకు
4. ఈ ఋణపత్రాలు కొనడం, అమ్మడం, మారడం, మరణం, దివాళా, మరణాలు, వారసత్వాలు, మరణశాసనాలు, ఇవి ఎలా జరుగుతాయి.

తక్కువ ఖర్చు చెయ్యండి
ఎక్కువ మిగిల్చి కూడ
బెట్టండి

3% విక్టరీ లోన్
1957 కు డబ్బు
పెట్టుబడి
పెట్టండి.

ఇండియా ప్రభుత్వపు ఆర్థికశాఖ వారి ప్రకటన.

AAA-1181-T6

ఒక ప్రాచీన వైద్యము

ఈ విధముగనే మంచి సమాచారములు విస్తరించుచున్నవి

ఉడ్ వర్డస్ గ్రైప్ వాటర్ బిడ్డలను బాగుగా రక్షించుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాములతో పోరాడు" నర్సుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-W W111-117 TEL W. WOODWARD LTD. LONDON ENGLAND

'లయన్ బ్రాండ్' హోసైరీ మాత్రమే వాడుడు

ఇండియాలో ముఖ్యమైన, గొప్ప హోజరై మాన్యుఫాక్చరర్ల ప్రొడక్టులు. నాణ్యదనములోను చాల కాలము మనుటలోను నాణ్యతనములోను పేరుగాంచినవి.

- బనియనులు
- అండర్ వేరులు
- స్పోర్టు షర్టులు
- స్లిప్ ఓవర్లు
- పుల్ ఓవర్లు
- స్త్రీలబ్లౌసులు, కోటులు

ప్రతి మంచి షాపులోను దొరకును

జాబులు యింగ్లీషులో గాని తెలుగులో గాని వ్రాయుడు.

THE MADURA KNITTING COMPANY
MADURA S. (India)

లోకప్రసిద్ధి పొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు నశ్యం
R. S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.

తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని,
అర్కోణం Arkonam, N. A. Dt



మీరు సీతాకోక చిలుకమారికి వస్త్రాల బదిన కర్ర కాక పోవచ్చును. కాని ప్రతివారు ఉద్దీపకమైన ముఖవర్చసు కలిగివుండవలెను.
పడిపుండిలో తొమ్మిదిమందికి, అందుకారమునకు కాలేయము సరిగా పనిచేయకుండుటే కారణము. దానిని లివర్జెన్‌తో గుణపరచుకొనుము.
మీ డాక్టరు ఆమోదించును.

LIVERGEN

SPON

STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA

ST-4

మద్రాసుకు డిపో మేనేజరు: బి. పి. శివంగారు, 114, వైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

ఉపాధ్యాయులకు కరువు బత్తెములు

గుంటూరుబోర్డు ఆర్థికలోటు

చీరాల, డిశెంబరు 5: యస్. ఎస్. పి. బోర్డు హైస్కూళ్లు మూడవదానికి జిల్లా బోర్డు డెలిగేట్ అధ్యక్షుడు సి. గోపాలరావునాయుడుగారు నిన్నటిదినం వచ్చారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుగారి నాయకత్వముతో ఉపాధ్యాయులు తమకు కరువు బత్తెము ఇవ్వలేదు అనీ అందుల్ల యిబ్బంది పడుతున్నాము అనీ చెప్పుకొన్నారు.

బోర్డు ఆర్థికపరిస్థితులు బాగాలేవు అనీ ఈ విషయం ప్రభుత్వమువారికి వ్రాశాము అనీ ఉత్తరువులు రాగానే కరువుబత్తెము ఉపాధ్యాయులకు కిందటి జూన్‌మాసమునుంచి లెక్కవేసి ఇస్తాము అనీ శ్రీ నాయుడుగారు చెప్పినారు.

బియ్యం స్థితి

బియ్యస్థితి పూర్వంకన్నా బాగుంది. అయితే సంతృప్తిగా ఉంది అనడానికి మాత్రం వీలులేదు.

రాష్ట్రవార్తలు

గడవపోలులో 5 వ తేది ఏకాధ్యాన్నం కొత్త మాలపల్లెలో అయిదుగురు ఇద్దు ఆకస్మాత్తుగా పరశురామప్రీతి అయినవి

* * *

శ్రీ పేట బాపయ్యగారి భార్య జబ్బుగా ఉన్నందుల్ల పెళ్లోలువారి వీరి రెండు నెలలు విడుదల చేసినారు.

* * *

దక్షిణ హిందీ ప్రచారక సంఘంవారు రాబోయే హిందీ పరీక్షలకు నిడదవోలును సెంటరుగా ఏర్పాటుచేశారు. ఆ ప్రాంతాలవారు యికనుండి ఇతరపట్టణాలకు యిందుకు వెళ్లవలసిరాదు.

* * *

తెనాలితాలూకా ఆయుర్వేద వైద్య మండలివారి కార్యనిర్వాహక వర్గసభవారు 3 వ తేదీన సమావేశము అయినారు. నాగలింగం వెంకటేశ్వరశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు తమ పట్టుదలను వదలిపెట్టి ఆంధ్ర వైద్యమండలికి తోడుపడవలెను అని తీర్మానము చేశారు.

* * *

కర్నూలు మహిళా సమాజ సప్తమవార్షికోత్సవము జరిగింది. వచ్చే సంవత్సరానికి శ్రీ పద్మా శేషాద్రిగారిని అధ్యక్షురాలుగాను శ్రీమతి అప్పరసు దరం మొదలియార్ సతినీ బాలసుందరం సతినీ ఉపాధ్యక్షులుగానూ శ్రీమతి జాన్‌సతి కార్యదర్శిగానూ యెన్నుకొన్నారు.

* * *

కాంగ్రెసు సేవకుడు ఆంధ్రమహాసభా సేవకుడు బి. సదానందమూర్తిగారు బ్లాక్ వాటరు జ్వరముతో బాధపడి ఖరగ్‌పూర్ జిల్లా మిడ్నాపూర్‌లో స్వర్గస్థులయినారు వీరు కటకములో ఆంధ్రసేవా సంఘమును స్థాపించినారు. నిఖిలాంధ్ర ఆంధ్రమహాసభను కటకములో జరపడానికి వీరే కారకులు.

* * *

శ్రీరంగం దేవాలయంలో ధ్వజస్తంభ పునరుద్ధారణ శ్రీ దేవమ్మగారి సాయంతో జరిగింది. వీరు మద్రాసులో వి. పెరుమాళ్ చెట్టి అండ్ సన్సువారి యజమానులు శ్రీ తిరువేంకటాచార్ చెట్టియారుగారి సతీతిలకము. ఈ ధ్వజస్తంభప్రతిష్ఠణము శ్రీరంగంలో యీ నెల 10 వ తేది ఆదివారం జరుగుతుంది.

* * *

"శ్రీదేశోద్ధారక ఆంధ్రభాషానిలయం" అనే పుస్తకభాండాగారం భద్రాచలం ఇలాకా కుకనూరు (నిజాం) గ్రామములో ఉంది దానికి ఇంతవరకూ సొంతభవనం లేదు. ఈమధ్య 500 రూపాయలు పెట్టి గ్రామమధ్యంలో ఒక డాబాకొన్నారు. మార్గశీర్ష శుద్ధ అష్టమినాడు మేళతాళాలతో గృహప్రవేశం అయినారు.

* * *

కోటుపల్లి గ్రామములో 3 వ తేదీన పట్టపగలు అగ్నికుల క్షత్రియుల తాలూకు ఇళ్లు 56 కాలిపోయినవి. ఈ ప్రమాదంవల్ల సుమారు 5 వేల రూపాయల ఆస్తి నష్టము అయిపోయింది. అమలాపురం వారు కొట్లూరు సూర్యనారాయణగారున్నూ యానాం జమీందారు అల్లూరి సత్యనారాయణగారున్నూ అగ్నిప్రమాద బాధితులకు అన్నదానము చేశారు.

* * *

గుంటూరుజిల్లా హిందీ ప్రచారక మండలి వార్షికోత్సవం తెనాలిలో డిశెంబరు 4 వ తేదీన జరిగింది. శ్రీ మోటూరి సత్యనారాయణచౌదరిగారు అధ్యక్షత వహించారు. బాపట్ల ఆడపిల్లల హైస్కూలు హెడ్ మిస్ట్రెస్ శ్రీ అత్తిలి స్వరాజ్యలక్ష్మిదేవిగారు (బి. ఏ. బి. ఇడి) సభారంభం చేశారు. హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి బహుమతులు పంచిపెట్టారు. హిందీ తెలుగు సాహిత్య పరిషత్తునుగురించి శ్రీ మోటూరి సత్యనారాయణ చౌదరిగారు ఉపన్యసించారు.

తిరుమలరావుగారిని ఎన్నుకొనుడు

రంగా, చంద్రమౌళిగార్ల ప్రకటన

నిడదవోలు, డిసెంబరు 4: ఆచార్య యన్. జి. రంగాగారు, కె. చంద్రమౌళిగారు స్టేట్ కౌన్సిలు ఎన్నికలో మె. తిరుమలరావుగారిని ఎన్నుకొనవలసినదిగ ఓటర్లకు విజ్ఞప్తిచేసిరి.

తెనాలి మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

తెనాలి, డిసెంబరు 4: తెనాలి మునిసిపల్ ప్రత్యేకసమావేశము నేడు ఉదయం 9½ గంటలకు జనాబ్ అబ్దుల్ వాహాబ్ సాహేబ్ (వైస్ చైర్మన్)గారి అధ్యక్షతను జరిగినది. తెనాలి మునిసిపల్ కౌన్సిలుకు చైర్మన్ ఎన్నిక సందర్భంలో 17 మంది సభ్యులు హాజరైరి. శ్రీ కన్నెగంటి వీరయ్యచౌదరి (కాంగ్రెస్)గారిని చైర్మన్‌గా వుండుటకుగాను శ్రీ రావి వెంకటసుబ్బయ్య చౌదరిగారు ప్రపోజుచేసిరి. శ్రీ మల్లాది సుబ్రహ్మణ్యంగారు బలపరిచిరి. రెండవ అభ్యర్థి లేనందున శ్రీ కన్నెగంటి వీరయ్యచౌదరిగారు తెనాలి మునిసిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

ఆంధ్రవర్తకుల సభ

మదరాసు, డిశెంబరు 6: ఆంధ్రవాణిజ్య సంఘంవారు ఈ నెల 29 వ తేదీన తెలుగు జిల్లాల్నుంచి వర్తక వాణిజ్యసంఘ ప్రతినిధులతో మదరాసులో సమావేశమై. కంట్రోలు, రేషనింగు పన్నులు, యుద్ధానంతర స్కీములు, ఆంధ్రదేశార్థికాభివృద్ధి గూర్చి సభలో చర్చింపబడును.

మదరాసు రేడియో

డిసెంబరు 9 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 7-15 కే. యస్. నారాయణమూర్తి (మురళి) మ॥ 2-10; సా॥5-30 రాజం వైద్యనాథన్. 2-30 యస్. నాగసుబ్రహ్మణ్యం. మ॥ 3-0 రికార్డులు. రా॥ 8-0 యం. యం దండపాణిదేశికర్.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-50 గీతావళి. (టి. జి కమలాదేవి) -15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 ఆర్. నటరాజన్ (ఫిడేలు) 6-0 యల్. షణ్ముగరత్నం. 8-0 మదరాసులో వలె. రా॥ 10-9 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 7:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) గ్రాత్తరకం మెషిన్‌పప్పు డిలీవరీ ఆఫీసు పెం 63-8-0 64 8 0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుకోనవా 165-0-0 166-0-0 పెంకాయనూనె 38 పౌను గం డబ్బా 1 కి 20-8-9 కొబ్బరికాయలు (ఏలోనురకం) 1100 కి 130-0-0 150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0 105-0-0: అముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 170-0-0

వక్కర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు. పెండి: నవరను 1 కి (చిల్లరధర) 45-8-0 పెట్లాంగారు తుం 65-0-0 పీనుపెండి తుంము 100 కి (రెడి) 121-8-0 తుం పెండి 1 కి 1-4-0.

పేర్సుటాక్సు. ప్రత్యేకం

లండన్ పెండి మార్కెటు

లండన్, డిసెంబరు 6:

పెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటిధర	నేటి ధర
హాజరు	23½	23½
పాయిదా	23½	23½

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు టాన్సు 1-కి

హాజరు	పౌ. 8-8-0	పౌ. 8-8-0

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, డిసెంబరు 6:

	నిన్నటిధర	నేటి ధర
వేరుసెనగలు కొరొమాండల్ పప్పు – ఇండియా		
తూర్పుకోస్తా సరుకు టన్ను 1 కి నామరం	పౌ. 30-7-6	పౌ. 30-7-6
రిడో పశ్చిమకోస్తా సరుకు టన్ను 1 కి నామరం	పౌ. 30-7-6	పౌ. 30-7-6

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, డిసెంబరు 6:

న్యూయార్కు దూది: డిసెంబరు 21.75 / 21.75 జనవరి 21.73 / 21.73 మార్చి 21.77 / 21.78 మే 21.76 / 21.77 జూలై 21.58 / 21.58 అక్టోబరు 20.84 / 20.85 డిసెంబరు 20.80 / 20.83 జనవరి 20.76 / 20.76 మార్చి 20.69 / 20.74.

మిడ్లింగ్ హాజరు	22.17
(గరిష్టధర)	21.75
(కనిష్టధర)	21.66

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం	21.83
నిన్న ..	21.71
నేటి ముగింపు పెం	21.77
నిన్న ..	21 80

విడుదల
డిశంబరు
14



జగదీశ్ ఫిలింసువారి

నాయనమ్మ

ఆంధ్రదేశములో
యేడు కేంద్రములందు
రిలీజుచేయబడును.

నరసూ రిలీజు.

మీరూ
మీ ధనమూ
భవిష్యత్తు

"నాడబ్బు నాస్వంతం. నాయిష్టం వచ్చినట్లు నేను దాని నెందుకు ఖర్చు చేసుకోకూడదు?" అంటారేమో. బౌను మీయిష్టమే. ఐతే, మీరు దానిని చెమట ఓడ్చి (కష్టపడి) సంపాదించి యున్నట్లయితే దానిని దండుగ చేసెయ్యాలని కోరుకుగదా? అత్యవసరం కానప్పుడున్నూ, అత్యధిక ధరలు చెల్లించి కొనేటప్పుడల్లా మీరు మీడబ్బును దండుగ పెట్టడమే జరుగుతున్నది. వెలలు మళ్లీ మామూలు స్థితికి వచ్చేవరకు కొనకుండా ఆగితే మరీ మంచిది.

భవిష్యత్తును మరచిపోవద్దు. యుద్ధం సమాప్తమై విజయలాభం కలిగినప్పుడు, భారతదేశం యుద్ధానంతర అభివృద్ధి కార్యాలకోసం యావచ్ఛక్తినీ సర్వసంపత్తినీ వినియోగించి శాంతికాలపు కళలను వృద్ధిచేసుకోవడం కోసం ఎంతయినా మూలధనం కావలసి యుంటుంది. మీరు ఇప్పుడు ఎంతకూడిక చేసి ఏమి మిగిల్చి సంపాదించుతారో అది మీ భవిష్యత్తుకు గట్టి పునాదును వెయ్యగలదు.

(త్రీమా) ఇన్సూరెన్సులోను, ప్రభుత్వ బుణాలలోను, పోస్టుఆఫీసు సేవింగ్సు సర్టిఫికేట్లలోను, పోస్టాఫీసు సేవింగ్సులోను, సేవింగ్సు బ్యాంకు అకౌంటులోను, సహకార సంఘాలలోను డబ్బు పెట్టుబడి పెట్టడం మంచిది. మీ ధనం సురక్షితంగా భద్రంగా ఉంటుంది. వీటిలో వేసిన డబ్బుకు మీకు మంచి ఫలితం కలుగుతుంది. లాభం, వడ్డీ వస్తుంది.

వీలైనంత ఎక్కువగా
కూడికే
చెయ్యండి.
మిగిల్చినదంతా
పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1116 TG

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras